AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
సంపుటి : 15 సంచిక : 231
శనివారం 21, జూన్ 2025
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily






## మా హక్కులు
# వదులుకోం

- జలవివాదాలపై చర్చలకు సిద్ధం
- పొరుగు రాష్ట్రంతో పేచీలకు వెళ్ళం
- 23న క్యాబినెట్‌లో చర్చ
- బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్లకు అడుగులు
- ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల–గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం.

## ప్రగతి పథంలో...
# బీహార్ అడుగులు



ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం
55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం
1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్,
26 కోట్ల మందికి మంచినీటి సరఫరా
పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం
మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి
బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

వివరాలు 2లో..



# పోలవరంతో భద్రాచలం మునక

రాముడు తెలంగాణలో..
భూములు ఎపిలో
ఎపిలో కలిపిన ఐదూళ్లు
వెంటనే వెనక్కి ఇచ్చేయాలి
తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

పేజీ 2

# ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
ఇంగ్లీష్ ఒక వారధిలాంటి భాష మాత్రమే
అమిత్ షా వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా
రాహుల్ కౌంటర్

2



# యోగాతో యోగ్యత

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

4

యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు.







వివరాలు 4లో..

# అంధ విద్యార్థుల గీతాలాపన

## భావోద్వేగంతో కంటతడి పెట్టిన రాష్ట్రపతి ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి తన 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు

# పోలవరంతో భద్రాచలం మునక

## రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో

## ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి

## తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

# ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

## వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

## ఇంగ్లీష్ ఒక వారదిలాంటి భాష మాత్రమే

## అమిత్ షా వ్ఆయఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు. సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

# కెసిఆర్ హయాంలో మరో అక్రమం

## సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు

## ప్రత్యేకంగా 917 జీవో విడుదల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు వారు కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015-16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది. 2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రజాధనం వ్యర్థం కావడం లేదు. దీనిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది

# మా హక్కులు వదులుకోం

## జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం

## ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం

## ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు

## 23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం

## బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు

## ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు

## ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016-2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

# ప్రగతి పథంలో... బీహార్ అడుగులు

## ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం

## 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం

## 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా

## పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం

## మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి

## బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు





**పాట్నా, అక్షిత ప్రతినిధి :**

బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నా రని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద 6,600 మంది లబ్దిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్దిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వరంగల్ కాంగ్రెస్ వర్గ విభేధాలు,ఫిర్యాదులు

## పార్టీకి నష్టం కలిగిస్తున్నయని ఆరోపిస్తున్న పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అధిష్టానానికి ఫిర్యాదు చేసే ఆలోచనలో కాంగ్రెస్ నేతలు”



వరంగల్, అక్షిత బ్యూరో:

ఉమ్మడి వరంగల్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ విభేదాలు మరోసారి తారస్థాయికి చేరాయి. వివాదాలకు రాజకీయ ప్రసంగాలకు ఒక ప్రత్యేకత ముద్ర గల మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వ్యవహార శైలి మరోసారి వార్తల్లో ప్రధానమయింది. గురువారం రాహుల్ గాంధీ జన్మదినము సందర్భంగా కార్యకర్తల మధ్యలో సంబరాలు నిర్వహిస్తూ తనదైన శైలిలో ప్రసంగిస్తూ కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రి కొండా సురేఖను కొండ దంపతుల రాజకీయాలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని, వారు గతంలో తెలుగుదేశం పార్టీలో ఆ పార్టీని భ్రష్టు పట్టించి, తెలంగాణ రాష్ట్ర సమితి ద్వారా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి ఇబ్బందులు కలిగిస్తున్నారని తనదైన శైలిలో తీవ్ర విమర్శలు గుప్పించారు. దమ్మ ధైర్యం ఉంటే వారు రాజీనామా చేసి మరల పోటీ చేసి గెలవాలని పరకాల నుంచి గెలిచిన వ్యక్తి తన కాళ్లు పట్టుకున్నాడని అప్పుడు తనకు సహకారం అందించానని చెప్పుకొచ్చిన కొండా మురళి వచ్చే ఎన్నికల్లో తూర్పు నుంచి కొండా సురేఖ పరకాల నుంచి తన కూతురు సుస్మిత పోటీ చేస్తారని ప్రకటించుకున్నారు. కొండా మురళి చేసిన ప్రసంగం పార్టీలో అందరినీ ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నదని,ఏదైనా అంతర్గత సమస్య ఉంటే పార్టీ వేదికల్లో,అధిష్టానం దృష్టిలో ఉంచి పరిష్కారం చేసుకోవాలి కానీ ఇలా ప్రజల్లో,ప్రతిపక్షాల ముందు చులకన గా పార్టీ ని దిగజార్చడం మంచిది కాదని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ విదేశాలు తిరుగుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో కృషి చేస్తూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, భూభారతి వంటి కార్యక్రమాలు చేపడుతుంటే కొండా దంపతులు ఈ రకమైన వివాదాలు సృష్టిస్తూ పార్టీని ప్రజల్లో చులకన చేస్తున్నారని దీనిని అధిష్టానం దృష్టిలో పెట్టుకొని పార్టీకి నష్టం కలిగించే వారిపట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పాల్గొని వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో బంగారు బోనం సమర్పించే అంశంపై బిన్నాభిప్రాయలు,కొండా దంపతుల వ్యవహార శైలిపై నేరుగా మీనాక్షి నటరాన్ కు పిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సందర్భంగా మీడియా సమావేశం లో పాల్గొన్న వారిలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరమణ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



వరంగల్, అక్షిత బ్యూరో:

ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన తోట వీరస్వామి, కే పోచయ్య, ఎం రమేష్, ఎం సుధాకర్, పి రమేష్ లు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

# చేర్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎన్నిక



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల పట్టణంలోని అక్షయ హాస్పిటల్ యందు శుక్రవారం డాక్టర్ కాశెట్టి మంజుల అధ్యక్షతన చేర్యాల ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఎన్నిక నిర్వహించడం జరిగింది. అధ్యక్షులుగా డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ , ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఏడెల్లి సంతోష్ కుమార్ , ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ తుంగ రఘునందన్ రానా , కోశాధికారిగా డాక్టర్ కా శెట్టి మంజుల , ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ .. ప్రజల పక్షాన ప్రజల ఆరోగ్య కోసమే అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వృత్తిపరంగా డాక్టర్లకు ఎదురయ్యే సమస్యల పట్ల దృష్టి సారిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుంగ శ్వేత, డాక్టర్ శ్రీ వాత్సవ, డాక్టర్ సతీష్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# యోగా మానవాళి వికాసానికి, ఆరోగ్యానికి అరుదైన దివ్యౌషధం

## సీ,కే,ఎం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ధర్మారెడ్డి

వరంగల్, అక్షిత బ్యూరో:

యోగ ప్రాముఖ్యతను చాటుతూ సీకేఎం ప్రభుత్వ కళాశాల ఎన్సిసి విద్యార్థులు అవగాహన ర్యాలీ,ఎన్సిసి పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రామదురై ఆదేశాల మేరకు కళాశాలలో యోగ పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల నుండి పోచమ్మ మైదాన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి హాజరై మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన యోగ విశ్వవ్యాప్తం అవుతుందని నేడు ఎన్నో దేశాలు యోగాని దినచర్యలో భాగంగా



చేసుకున్నాయని తెలిపారు. మనదేశంలో కూడా యోగాకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. ప్రతిరోజు యోగాసనాల ద్వారా రోగాలు, రుగ్మతలు దరిచేరకుండా చేయవచ్చని చెప్పారు ప్రతిరోజు 45 నిమిషాలు యోగాకు కేటాయించి యోగాసనాలు చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అనే నినాదంతో ఎన్సిసి విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని తోటి విద్యార్థినీ విద్యార్థులను ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని తీసుకున్నందుకు వారిని కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, లైబ్రరీ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, సూపరిండెంట్ శ్రీనివాస్, ప్రకాష్, జ్ఞానేశ్వర్, పాష, రామరాజు తదితర టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.




# కే,ఎం,సీ లో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ కావ్య

## వైద్యం తో పాటు పరిశోధనల్లో వైద్య విద్యార్థులు రాణించాలి



వరంగల్, అక్షిత బ్యూరో:

కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపుదిద్దుకుంటోందని, అన్ని రకాల సేవలతో ప్రత్యేకంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవకుండా పరిశోధనలపై దృష్టిసారించేందుకు ఈ యూనిట్ దోహదం చేస్తుందని తెలిపారు. యూనిట్ ద్వారా పరిశోధనలు చేపడితే వైద్యశాస్త్ర పురోగతి మరింత సుసాధ్యం అవుతుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయ లక్ష్మి,సురేందర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజానికి యోగా అద్భుత మార్గం

## -మాజీ ఎంపీ నామ

## -భారతీయ సంస్కృతికి ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిన యోగా

ఖమ్మం /అక్షిత బ్యూరో :

జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. యోగా మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని శారీరకంగా మరియు మానసికంగా సమతుల్యం సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోజువారీ జీవనశైలిలో యోగాసనాలు ధ్యానం శ్వాసాభ్యాసాలను అనుసరించడం ద్వారా ఒత్తిడి ఆందోళనల నుంచి విముక్తి లభిస్తుందని వివరించారు. యోగా వ్యక్తిత్వ వికాసానికి లోతైన ఆలోచనశక్తి పెంపునకు శాంతి సౌఖ్యం ఐక్యతను అందించే శక్తిమంతమైన సాధనమని అభివర్ణించారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాలు యోగా చేయాలని సూచించారు. యువత దీన్ని జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన దినచర్యలో భాగంగా ప్రతి రోజు యోగా చేస్తానని నామ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రత్యేక యోగా



కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం పెంచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో యోగా కార్యక్రమాలను ప్రోత్సహించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని నామ ఆకాంక్షించారు.

# దాతల సహకారం అభినందనీయం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## పీడియాట్రిక్ విభాగంలో దాతలతో కలసి పరికరాలను ప్రారంభించిన కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో:

ఎంజీఎం ఆసుపత్రిలో పీడియాట్రిక్ విభాగానికి పరికరాలు అందించిన దాతల సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం యంజీఎం ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగానికి బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్, జనప్రియ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద 60 లక్షల రూపాయల విలువ చేసే పీడియాట్రిక్ విభాగానికి చఅవసరమయ్యే ఎక్స్ రే, ఈ సీజీ మెషిన్, పారా మానిటర్లు, డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ వంటి13 వివిధ రకాల పరికరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ తో పాటు పొరుగు రాష్ట్రాలైన చత్తీస్గఢ్ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రిలో సి ఎస్ ఆర్ కింద దాతలు అందించిన పరికరాల వల్ల ఎన్ఐసీయూ, ఎస్ ఎన్ సి యు పీడియాట్రిక్ విభాగాలు బలోపేతమై చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు తోడ్పడుతాయని అన్నారు. దాతలు ముందుకు వచ్చి మరింత ఉదారత వహించి ఆసుపత్రికి కావాల్సిన అవసరాలను కల్పించాలని కలెక్టర్ కోరారు. ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గత సంవత్సరం కాలం నుండి తరచుగా తనిఖీలు చేస్తూ ఆసుపత్రి బలోపేతం, మెరుగుదలకు కృషి చేయడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం ఎంజిఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో దాతలకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్ కంట్రీ హెడ్ సుధా జిజారియా, జనప్రియ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండి సతీష్ కుమార్, ఎంజీఎం పర్యవేక్షకులు కిషోర్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ఎం ఓ లు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతీ దరఖాస్తులు మరో మూడు రోజులు స్వీకరించాలి

## వ్య.కా.సం నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

భూ భారతి సదస్సును గ్రామ గ్రామాన నిర్వహించడం హర్షణీయమని, దురదృష్టవశాత్తు అట్టి సదస్సులో పాల్గొనలేకపోయిన రైతాగానికి మరో మూడు రోజులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాడు విజ్ఞప్తి చేశారు .. భూ భారతి సదస్సులో పాల్గొలేకపోయిన నిరుపేద రైతుల, వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో స్థానిక నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరిగిన భూభారతి సదస్సులు నిర్వహించినప్పటికీ ఆరోగ్య కారణాలవల్ల మరి ఇతర కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేకపోయిన వివిధ గ్రామాల్లోని రైతులకు మరొక మూడు రోజుల గడువు పెంచి, అందరి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. సమయానికి గ్రామాల్లో లేకపోవడం, వల్ల మాత్రమే



దరఖాస్తు చేసుకోలేకపోయారని కావాలని ఏ రైతు కూడా నిర్లక్ష్యం చేయడని అధికారులు గుర్తించాలని అందువల్ల గ్రామాల్లో మిగిలిపోయిన రైతాంగానికి మరొక అవకాశం కల్పించాలని కోరిన వెంటనే సంబంధిత పై అధికారులతో స్థానిక తహసిల్దార్ సంప్రదించి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండల వ్యాప్తంగా ఇంకా కొన్ని వందల మంది రైతులు దరఖాస్తు చేసుకోక మదన పడుతున్నారని వారి ఈతి బాధలు గమనంలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్కు జిల్లా మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంద సైదమ్మ, బొల్లెద్దు శైలజ,మహమ్మద్ ఖాసిం, కే శంకర్,బొలిశెట్టి నాగయ్య, బొలిశెట్టి రమేష్,దుద్దూరి సైదమ్మ,రేఖ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాని పరామర్శించిన... మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యేలు....

జనగామ, అక్షిత ప్రతినిధి:

ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న... జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని శుక్రవారం మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, మహమూద్ అలీ, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. హరీష్ రావు, మహమ్మద్ అలీలతో ఎమ్మెల్యేలు జహీరాబాద్, సంగారెడ్డి, కుత్బుల్లాపూర్ మాణిక్యరావు, చింతా ప్రభాకర్ , వివేక్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రావు, బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, గట్టు రామచంద్రం రావు గార్లు ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ప్రజలు కోరేది శాంతి, యుద్ధం కాదు

## సంపాదకీయం...

**జూన్ 24, 25 తేదీలలో ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (నాటో) శిఖరాగ్ర సమావేశం, నెదర్లాండ్ లోని 'ది హేగ్' నగరంలో జరగబోతోంది. ట్రంప్ రెండవ దఫా అధ్యక్షుడయ్యాక జరుగుతున్న మొదటి నాటో శిఖరాగ్ర సమావేశమిది. నాటో కొత్త ప్రధాన కార్యదర్శి మార్క్ రుట్టే, మార్చి 13న వైట్ హౌస్‌లో ట్రంప్‌ను కలిసి, అమెరికా ప్రభుత్వం ఉక్రెయిన్ యుద్ధానికి అందిస్తున్న సాయంపై ప్రశంసలు కురిపించి, అమెరికా శక్తిని విశ్వవేదికపై చాటేలా, ట్రంప్ సహకారంతో నాటో శిఖరాగ్ర సమావేశం విజయవంతం అవుతుందన్న ఆకాంక్షను వ్యక్తం చేశాడు. నాటోలో పూర్తి సభ్యులుగా ఉన్న 32 దేశాలలో, ముప్పై ఐరోపాలో ఉండగా, అమెరికా, కెనడా మాత్రమే ఐరోపాయేతర దేశాలు. అన్ని ఐరోపా దేశాలున్నా, నాటో ఉనికిని నిర్వచించేది అమెరికా మాత్రమే. అది అమెరికా బల ప్రదర్శన వేదిక తప్ప మరోటి కాదని, నాటోయే అమెరికా అని, రుట్టే వ్యాఖ్య చెబుతోంది. ఈ నేపథ్యంలో, ఐరోపా సభ్యులు తమ మిలిటరీ వ్యయాలను పెంచకపోతే అమెరికా నాటో నుండి వైదొలుగుతుందన్న ట్రంప్ బెదిరింపులు, తాటాకు చప్పుళ్ళు తప్ప మరేమీ కావు.**



నాటో ఒక స్వతంత్ర సంస్థ కాదు. రుట్టే సూచించినట్లు, అది ప్రపంచ వేదికపై తన బల ప్రదర్శనకు అమెరికా వాడే ఒక పనిముట్టు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిశాక తూర్పు ఐరోపాను క్రమంగా నాటో నీడ లోకి లాగి, అమెరికా ఆ ప్రాంతాన్ని తన అక్కరకు వాడుకునే దేశాల గుంపుగా మార్చింది. ఐరోపా సమాఖ్య (యూరోపియన్ యూనియన్) తూర్పు ఐరోపా దేశాలకు సభ్యత్వం ఇస్తూ, సభ్యదేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సమన్వయం కోసం పలు స్వతంత్ర సంస్థల ఏర్పాటుకు ప్రయత్నించినా, నాటో జోక్యం ద్వారా ఈ ప్రయత్నాలను నీరుగార్చి, తన ప్రయోజనాలే ఐరోపా సమాఖ్య విస్తరణకూ పునాదులయ్యేట్టు చూసింది, అమెరికా.

### అమెరికా చేతుల్లోని అత్యంత ప్రమాదకరమైన సంస్థ

ఈ భూమిపై అత్యంత ప్రమాదకరమైన సంస్థ నాటో అనడంలో అతిశయోక్తి లేదు. ఇది నాటో కూటమి నిజస్వరూపం. సోవియట్ యూనియన్ పడిపోయాక, పలు దేశాలలో నాటో చేసిన విధ్వంసం తెలి యనిది కాదు. ఈ కూటమి ఎగదోసిన సాయుధ వైరాలు, మానవాళిని అణు యుద్ధపు అంచులకు తోసుకుపోతున్నాయి. గడచిన కొన్ని దశాబ్దాల లో ఈ కూటమి ఒడిగట్టిన దారుణాలు అన్నీ ఇన్నీ కావు. 1995లో బోస్నియా లోని సెర్బులపై నాటో బాంబు దాడులు జరిపినప్పుడు, రష్యా అధ్యక్షుడు అన్న మాట గుర్తు చేసుకోవాలి. ”రష్యా సరిహద్దుల వరకు నాటో వస్తే, ఏం జరుగుతుందో ఈ బాంబు దాడులే సూచిస్తున్నాయి%ొ%..అదే జరిగితే ఐరోపా ఖండం అంతటా యుద్ధం రగులుకుంటుంద” ని చెప్పిన ఆ రష్యా అధ్యక్షుడు పుతిన్ కాదు. మనకు అమెరికా పక్షపాతిగా పరిచయమున్న బోరిస్ ఎల్సిన్ అన్న మాటలవి. నాటో కూటమి జర్మనీని దాటి తూర్పుకి విస్తరించబోదని అమెరికా ఇచ్చిన హామీతో, 1990లో జర్మనీ పునరేకీకరణకీ, ఆ దేశ నాటో సభ్యత్వానికీ అయిష్టంగానైనా సోవియట్ యూనియన్ ఒప్పుకోలు తెలిపింది. 'జర్మన్లను తొక్కి ఉంచాలి. రష్యన్లను బయట ఉంచాలి' అన్న అమెరికా లక్ష్యం జగద్విదితం. ఈ లక్ష్యం నాటో నిర్మాణంలో ఒక ముఖ్య భాగం. రష్యా సరిహద్దుల దాకా తన సాయుధ కార్యకలాపాలను విస్తరించడం ఆనాటి నాటో ఒప్పందంలో భాగం కాదు. అలాగే నాటో జెండానెత్తి ఎక్కడో ఉన్న దక్షిణ చైనా సముద్రానికి పోయి, అక్కడ 'ఓడల రాకపోకల స్వేచ్ఛ' (ఫ్రీడం ఆఫ్ నావిగేషన్) నెపం పెట్టి చైనాని కవ్వించడం, నాటో విధిలో ఒకటి కాదు. ఈ చేతలవల్ల కూటమిలోని ఐరోపా సభ్య దేశాల ప్రయోజనాలు ఎంతగానో దెబ్బతిన్నాయి. అయినా, తనకు పోటీ ఇవ్వగలిగే సత్తా ఉన్న చైనా, రష్యాలను ఏం చేసైనా బలహీనపరచాలన్న అమెరికా పంతమే తన పరమావధిగా నాటో ముందుకు పోతోంది. రష్యా, చైనాల వల్ల ఐరోపా దేశాలకు ఏ ముప్పూ లేదు, రాబోదు. తన సరిహద్దులను నాటో మోహరింపు నుండి కాపాడుకోవడానికి మాత్రమే ఉక్రెయిన్‌లో యుద్ధం మొదలు పెట్టవలసి వచ్చిందని రష్యా%ొ%తమ సాయుధ బలం స్వరక్షణకే తప్ప, ఐరోపా దేశాలపై దాడి చేసే ఆలోచనగాని అవసరంగాని తనకు లేదని చైనా, పలుమార్లు స్పష్టం చేశాయి.

నాటో రక్షణ బడ్జెట్‌పై మల్లగుల్లాలు

2024 డిసెంబర్ ఎన్నికల్లో ట్రంప్ గెలుపు అనంతరం ఐరోపా అధికారులతో సంప్రదింపులు జరిపిన ఆయన సహాయక బృందం, నాటో సభ్య దేశాలు తమ సైన్యాల బడ్జెట్లను దేశ ఆదాయంలో కనీసం 5 శాతానికి పెంచాలన్న ట్రంప్ డిమాండ్‌ను లేవనెత్తింది. ఇప్పటి వరకు ఉన్న లక్ష్యం 2 శాతం కాగా, రక్షణ ఖర్చును 5 శాతానికి పెంచడం వెంటనే చేయగల పని కాదు. 2024లో ఒక్క పోలాండ్ మాత్రమే తన స్థూల ఆదాయంలో 4 శాతం పైన (4.12 శాతం) సైనిక రంగానికి వెచ్చించింది.

సైన్యానికి భారీగా ఖర్చు చేసే అమెరికానే తన స్థూల ఆదాయంలో 3.38 శాతం వెచ్చిస్తుంది. అలాంటిది ఉన్నపళంగా ఐరోపా దేశాలు సైన్యంపై వ్యయం 5 శాతానికి పెంచాలంటే, ఆయా దేశాలు సాంఘిక సంక్షేమం కేటాయింపుల్లో భారీ కోతలు పెట్టాల్సిందే. 5 శాతం చేరుకోవడానికి అమెరికా గడువు పెట్టలేదు. అయితే, కూటమిలోని దేశాలన్నీ, పై లక్ష్యం చేరుకోవడానికి తగిన ప్రణాళికలు రూపొందించి, తామే గడువులు నిర్ణయించి, అవి నిక్కచ్చిగా అమలు చేయాలని– అమెరికా నుండి నాటోకు రాయబారిగా ఉన్న మాథ్యూ విటాకర్ స్పష్టం చేశాడు. 1949లో నాటో ఏర్పడినప్పటి నుండి, సభ్య దేశాలు సైన్యంపై ఎంత ఖర్చు పెట్టాలో, ఎన్నడూ స్పష్టమైన ప్రమాణాలు ఎన్నడూ పెట్టుకోలేదు. 1952లో జరిగిన లిస్బన్ ఒప్పందంలో నాటో బలగాల సంఖ్యకు సంబంధించి లక్ష్యాలను నిర్ణయించినా, యుద్ధానంతర యూరోప్‌లో ఉన్న ఆర్థిక సంక్షోభం వల్ల ఆ లక్ష్యాలు చేరుకోలేదు. 1990లలో, నాటో సభ్య దేశాలు తమ దేశరక్షణ అవసరాలపై అంచనా కోసం ఒక 'రక్షణ ప్రణాళికా ప్రశ్నావళి' నింపాయి. కానీ దాని ఆధారంగా బడ్జెట్ లక్ష్యాలు నిర్ణయించలేదు. రీగన్ సమయంలో (1981–1989) అమెరికా తన దేశ ఆదాయంలో సుమారు 6 శాతాన్ని రక్షణకు వెచ్చించేది. ఆనాడు కూడా నాటో బలగాలపై అమెరికా చర్చ లేవనెత్తి, యూరోపియన్ సభ్యదేశాలు తమ సైనిక వ్యయాన్ని జిడిపి లో 4 శాతం వరకు పెంచాలని డిమాండు చేసింది. సోవియట్ యూనియన్ పతనమైన తొలి నాళ్ళలో నాటో సభ్యదేశాలు తమ సైనిక బడ్జెట్లను తగ్గిస్తాయన్న భయం అమెరికాకు ఉండేది.

## అంధ విద్యార్థుల గీతాలాపన

### భావోద్వేగంతో కంటతడి పెట్టిన రాష్ట్రపతి ముర్ము



**డెహ్రాడూన్, అక్షిత ప్రతినిధి :**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి తన 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్ఐఈపీవీడీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యారని చెప్పారు. ’కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట‘ అని అన్నారు. పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్లే ఒకనాటి నిశ్చయంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## యోగాతో యోగ్యత వస్తుంది

### ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## 5 బంతుల్లో 4 వికెట్లు..

### తమిళనాడు ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో అద్భుతమైన ఫీట్

**అక్షిత ప్రతినిధి :**

క్రికెట్ అంటేనే అనూహ్య మలుపులు, ఉత్కంఠభరితమైన క్షణాలు. అలాంటి ఒక అద్భుత ఘట్టం తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో చోటు చేసుకుంది. సేలం వేదికగా జరిగిన ఒక మ్యాచ్‌లో సూర్య ఆనంద్ అనే యువ బౌలర్ తన అద్భుతమైన బౌలింగ్‌తో తన జట్టుకు అసాధారణ విజయాన్ని అందించాడు. చివరి ఓవర్‌లో 5 బంతుల్లో ఏకంగా 4 వికెట్లు పడగొట్టి, హ్యాట్రిక్ సాధించి, నెల్లై రాయల్ కింగ్స్‌ను నివ్వెరపరిచాడు. సీచెమ్ మదురై పాంథర్స్ వర్సెస్ నెల్లై రాయల్ కింగ్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. మదురై పాంథర్స్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నెల్లై రాయల్ కింగ్స్ విజయం దిశగా సాగుతోంది. చివరి రెండు ఓవర్లలో వారికి కేవలం 11 పరుగులు మాత్రమే అవసరం కాగా, చేతిలో 4 వికెట్లు ఉన్నాయి. నెల్లై విజయం దాదాపు ఖాయం అనిపించింది. అయితే, 19వ ఓవర్‌ను వేయడానికి సూర్య ఆనంద్ వచ్చాడు. అప్పటి వరకు నెల్లై జట్టు క్రీజ్‌లో నిలదొక్కుకున్న సోనూ యాదవ్ (32) ను మొదటి బంతికే అవుట్ చేసి సూర్య ఆనంద్ మదురైకి ఆశలు రేపాడు. తర్వాతి బంతి డాట్ బాల్. ఆ తర్వాత జరిగిన మూడు బంతుల్లో యుధీశ్వరన్ (0), సచిన్ రాఠీ (0), ఇమ్మాన్యుయేల్ చెరియన్ (0) లను వరుసగా అవుట్ చేసి సూర్య ఆనంద్ హ్యాట్రిక్ నమోదు చేయడంతో పాటు మొత్తం 5 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టాడు. ఈ అనూహ్య బౌలింగ్‌తో నెల్లై రాయల్ కింగ్స్ 18.5 ఓవర్లలో 158 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా, సీచెమ్ మదురై పాంథర్స్ 10 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. సూర్య ఆనంద్ ఈ అద్భుతమైన ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్నాడు. అతని ఈ ప్రదర్శన కేవలం బౌలర్లు కూడా మ్యాచ్‌లను గెలిపించగలరని నిరూపించింది. ఈ విజయంతో మదురై పాంథర్స్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది.క్రికెట్ అభిమానులకు ఈ మ్యాచ్ ఒక చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది. సూర్య ఆనంద్ అద్భుతమైన బౌలింగ్ చివరి క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్నే మార్చివేసింది. ఈ ప్రదర్శన తమిళనాడు ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిపోతుంది. సూర్య ఆనంద్ లాంటి యువ ప్రతిభావంతులకు ఈ లీగ్ ఒక అద్భుతమైన వేదిక అని మరోసారి రుజువైంది.

# జట్టులో నితీష్‌కు దక్కని చోటు

### జట్టులోకి శార్దూల్ ఠాకూర్..
### సాయి సుదర్శన్‌కూ అవకాశం
### ఇంగ్లాండ్‌తో భారత్ తొలి టెస్టు షురూ
### టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్

**అక్షిత ప్రతినిధి :**

భారత్– ఇంగ్లాండ్ మధ్య హెడింగ్లీ వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం అయ్యింది. ఈ మ్యాచ్?లో టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో భారత్ తొలుత బ్యాటింగ్?కు దిగనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తర్వాత భారత్ ఆడుతున్న తొలి మ్యాచ్ కావడం వల్ల సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్?లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి నిరాశే మిగిలింది.ఎన్నో ఆశలతో ఇంగ్లాండ్?కు పయణమైన నితీశ్?కు తొలి మ్యాచ్?లో చోటు దక్కలేదు. ఆల్?రౌండర్ కోటాలో నితీశ్?కు బదులుగా మేనేజ్?మెంట్ శార్దూల్ ఠాకూర్?ను ఎంపిక చేసింది. అయితే ఈ సిరీస్?లో ఇది మినహా ఇంకా నాలుగు మ్యాచ్?లు ఉన్నాయి. తదుపరి మ్యాచ్?ల్లోనైనా నితీశ్ చోటు దక్కించుకోవాని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కాగా, గతేడాది నవంబర్?లో బోర్డర్– గావస్కర్ ట్రోఫీతో నితీశ్ టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చాడు. ఈ సిరీస్?లో పూర్తిగా ఐదు మ్యాచ్?లు ఆడాడు. కెరీర్?లో తొలి సీజన్, అదీనూ ఆసీస్ గడ్డపై ఆడినప్పటికీ నితీశ్ ఆకట్టుకున్నాడు. 9 ఇన్నింగ్స్?లో 37 సగటుతో 298 పరుగులు చేశాడు. ఇందులో ఓ సూపర్ సెంచరీ ఉంది. కాగా, రీసెంట్?గా ముగిసిన ఐపీఎల్?లో అదరగొట్టిన యంగ్ ప్లేయర్ సాయి సుదర్శన్ ఈ మ్యాచ్?తో టెస్టు అరంగేట్రం చేశాడు. 23ఏళ్ల లెఫ్ట్ హ్యాండర్ 2023లో వన్డే, 2024లో టీ20ల్లో ఎంట్రీ ఇవ్వగా టెస్టుల్లో తాజాగా అడుగుపెట్టాడు. ఈ మ్యాచ్?లో సుదర్శన్ మూడో స్థానంలో బ్యాటింగ్?కు దిగే ఛాన్స్ ఉంది. మరోవైపు, దాదాపు 8ఏళ్ల తర్వాత కరుణ్ నాయర్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. అతడు మిడిలార్డర్?లో బ్యాటింగ్?కు రానున్నాడు. కరుణ్ చివరిసారిగా 2017లో టెస్టు మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత పలు కారణాలతో జట్టులో చోటు కోల్పోయాడు. సాయి సుధర్సన్, టీమ్‌లో ఏ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడో, టెస్టలలో ఎలాంటి ప్రదర్శన చేస్తాడో అన్న చర్చ సాగింది. ఇంగ్లండ్ వేళ్లే టీంలోనే కాదు ఇప్పుడు ఏకంగా ప్లేయింగ్ లెవన్‌లో చోటు లభించింది. ఇంగ్లాండ్‌లో టెస్టలు ఆడే అవకాశం ఏ క్రికెటర్ అయినా ప్రతిష్టాత్మకంగా భావిస్తాడు. సద్వినియోగం చేసుకొని సత్తా చాటాలని అనుకుంటారు. ఇప్పుడు అదే భావన వ్యక్తం చేశాడు సాయి సుదర్శన్. ఇంగ్లీష్ పిచ్‌లు అంత ఈజీగా ఉండవు. అలాంటి పిచ్‌లపై అరంగేట్రం చేస్తున్న సాయి సుదర్శన ప్రదర్శన ఎలా ఉంటుందో అన్న ఆసక్తి ఆయన అభిమానుల్లో ఉంది. ఇంగ్లాండ్‌తో జరిగే మొదటి టెస్ట్ మ్యాచ్‌కు భారత టీమ్‌లో కెప్టెన్‌గా శుభ్‌మన్‌గిల్ ఉంటే... ఓపెనర్లుగా జైస్వాల్, కెఎల్ రాహుల్ ఉన్నారు. సాయి సుధర్సన్‌కు టీమ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. ప్రాక్టీస్ సెషన్లలో కోచ్ గౌతం గంభీర్ అతనితో మాట్లాడి పిచ్ స్వభావంపై టెక్నిక్‌పై కొన్ని సూచనలు చేశాడు. సాయి సుధర్సన్ పిచ్‌ను చూసి, ప్రార్థన చేసి, ఫిస్ట్ పంప్ చేసిన సంగతి వైరల్ అయింది. అప్పుడే ఫస్ట్ టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడనే విషయం ఖరారు అయ్యింది. ఇప్పుడు ఏకంగా అధికారిక ప్రకటన వచ్చేసింది. సాయి సుధర్సన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తుండగా కరణ్ నాయర్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. సాయి సుదర్శన కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా, ఫస్ట్–క్లాస్ క్రికెట్‌లో కూడా మంచి ఫార్మ్ కనబరిచాడు. అతను 29 ఫస్ట్–క్లాస్ మ్యాచ్‌ల్లో 1957 పరుగులు సాధించాడు. ఓపెనర్‌గా 33 ఇన్నింగ్స్‌ల్లో సగటు 42.33, మూడవ స్థానంలో 8 ఇన్నింగ్స్‌ల్లో సగటు 34.88, ఆరవ స్థానంలో 6 ఇన్నింగ్స్‌ల్లో సగటు 45.33తో పరుగులు సాధించాడు.ఇంగ్లాండ్‌లో సర్రే కౌంటీ క్రికెట్ క్లబ్‌తో కొన్ని మ్యాచ్‌లు ఆడిన అనుభవం కూడా సాయికి ఉంది. అతను 7 మ్యాచ్‌లు ఆడి, ఇంగ్లీష్ పరిస్థితులను అర్థం చేసుకున్నాడు. ఇది ఈ టెస్ట్ మ్యాచ్‌లో అతనికి చాలా ఉపయోగపడుతుందని టీమిండియా భావిస్తోంది. చాలా క్షాలం తర్వాత జట్టులోకి కరుణ్ నాయర్ రీ ఎంట్రీ ఇచ్చాడు. తను ఈ మ్యాచ్ లో ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక బ్యాటింగ్ లైనప్ విషయానికొస్తే కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఓపెనర్లుగా బరిలోకి దిగుతారు. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. ఈ మ్యాచ్ తనకు డెబ్యూ కావడం విశేషం. సీనియర్ ప్లేయర్ అయిన అభిమన్యు ఈశ్వరన్ ను కాదని సుదర్శన్ ను జట్టులోకి తీసుకున్నారు. ఇటీవల ఐపీఎల్లో రెడ్ హాట్ ఫామ్ లో ఉండటమే దీనికి కారణం. ఇక నాలుగు, ఐదు స్థానాల్లో గిల్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ బ్యాటింగ్ చేస్తారు. స్పిన్ ఆల్ రౌండర్ గా రవీంద్ర జడేజా బరిలోకి దిగుతాడు.

భారత్ తుది జట్టు : యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్(వికెట్ కీపర్), కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ

ఇంగ్లాండ్ తుది జట్టు: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జామీ స్మిత్(వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్సే, జోష్ టంగ్, షోయబ్ బషీర్



# కాలుష్య పరిశ్రమల మాటేంటి?

## ఔటర్ వెలుపలికి పంపేదెప్పుడు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ నగరంలో జనావాసాల మధ్య ఉన్న పరిశ్రమలను ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) వెలుపలికి తరలించాలన్న ప్రణాళికలు కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రత్యామ్నాయ స్థలాలు సిద్ధంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో చిత్తశుద్ధి లోపించడంతో పరిశ్రమల తరలింపు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన కొత్తలోనే నగరంలోని పరిశ్రమలను ఔటర్ వెలుపలికి తరలిస్తామని ప్రకటించినా, కానీ అడుగు కూడా ముందుకు కదల్లేదు. గతంలో శివారు ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలు నగర విస్తరణ వల్ల జనావాసాలు పెరిగిపోయి ఇప్పుడు కాలనీల మధ్యలోకి చేరినైట్టెంది. దీంతో కాలుష్య సమస్య ఏర్పడుతుండగా, సదరు పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి దశలవారీగా తరలించాలని నిర్ణయించారు.

## 22 ప్రాంతాల్లో..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పరిశ్రమల తరలింపునకు ఔటర్ వెలుపల 22 ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ భూములను గుర్తించారు. ఇందులో ఉన్న 800 ఫార్మా కంపెనీలను రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో ప్రతిపాదిత ఫార్మాసిటీకి, అలాగే కాటేదాన్, జీడిమెట్లలోని 35 స్టీల్ కంపెనీలను 150 ఎకరాల విస్తీర్ణంగల వికారాబాద్ జిల్లా రాకంచర్ల ఇండస్ట్రియల్ పార్క్‌కు తరలించాలని నిశ్చయించారు. వంటనూనె పరిశ్రమలను జహీరాబాద్‌లోని బుచినేపల్లి ఇండస్ట్రియల్ పార్క్‌కు, టెక్స్‌టైల్ పరిశ్రమలను సంగారెడ్డిలోని ఇంద్రేశం ఇండస్ట్రియల్ పార్క్‌కు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పరిశ్రమలను తరలించే ఆయా పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశారు.

## పెరుగుతున్న కాలుష్యం

నగరాన్ని కాలుష్య కాసారంగా మారుస్తున్న పరిశ్రమలను జనావాసాలకు దూరంగా పంపించే ప్రక్రియ రేవంత్ సర్కారు అలసత్వంతో ఆగిపోయింది. ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్టు మొదట ప్రకటించిన ప్రభుత్వం.. ఆ తర్వాత కోర్టు ఆదేశాల ప్రకారం గ్రీన్ ఫార్మాసిటీ ఏర్పాటు చేస్తామని తెలిపింది. దీంతో ఫార్మా పరిశ్రమలను ఎక్కడికి తరలించాలనేది అంతుబట్టకుండా ఉన్నది. అలాగే ఇతర పరిశ్రమల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే స్థలాలను సిద్ధం చేసినప్పటికీ వాటి తరలింపులో ప్రస్తుత ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. ఫలితంగా కాలుష్య సమస్య నానాటికీ పెరుగుతూపోతున్నది. సమీప కాలనీలవాసులకు ఇది పెను సమస్యగా పరిణమిస్తున్నది. కాగా, ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలకు నోటీసులు జారీ చేసినట్టు టీజీఐఐసీ అధికారులు తెలిపారు. అయితే వివిధ కారణాలతో యజమానులు గడువు కోరుతున్నారని, బలవంతంగా తరలిస్తే లేనిపోని సమస్యలు ఉత్పన్నమవుతాయనే మౌనం గా ఉంటున్నామన్నారు. కాగా, ప్రభుత్వం నుంచి కూడా తమపై ఎటువంటి ఒత్తిడి లేదని వారు అంటుండటం గమనార్హం.

హైదరాబాద్ నగరంలో 1,746 కంపెనీలు కాలుష్యానికి కారణమవుతున్నట్టు ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఈపీటీఆర్ఐ) గుర్తించింది.

కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఫార్మా, కెమికల్, మెటల్, పేపర్, రబ్బర్, పెయింట్స్, టెక్స్‌టైల్స్ తదితర సంస్థలు.

800లదాకా చిన్న, మధ్య, భారీతరహా ఔషధ తయారీ కంపెనీలు.

పెరిగిపోతున్న వాహన కాలుష్యానికి తోడవుతున్న జనావాసాల మధ్యనున్న పారిశ్రామిక పొల్యూషన్.

గాలి కాలుష్యమేగాక, పారిశ్రామిక వ్యర్థాలతో తీవ్రంగా జరుగుతున్న భూ, జల కాలుష్యాలు.

మితిమీరిన కాలుష్యంతో అనారోగ్యం బారినపడుతున్న సమీప ప్రాంతాల ప్రజలు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో పట్టించుకోని అధికారులు. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితులు.







www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## వెండికి తగ్గిన డిమాండ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన వెండి ఎట్టకేలకు శాంతించింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,000 తగ్గి రూ.1,07,200కి దిగొచ్చింది. ఈవారంలో వెండి ధర చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,08,200 పలికిన విషయం తెలిసిందే.రికార్డు స్థాయికి దూసుకుపోవడంతో వెండిని కొనుగోలు చేయడానికి సామాన్యులు జంకుతున్నారు. వెండితోపాటు బంగారం ధరలు కూడా దిగొచ్చాయి. బంగారం ధర రూ.150 తగ్గి రూ.1,00,560గా నమోదైంది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.99,800కి తగ్గింది. వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ అమెరికా ఫెడరల్ రిజర్వు తీసుకున్న నిర్ణయంతో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయని విశ్లేషకులు చెపుతున్నారు.



# తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుడికి ఆర్థిక సహాయం




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం ఆధ్వర్యంలో తలాడలో ఇటీవల మృతి చెందిన గ్రామీణ వైద్యుడికి బొగ్గుల కృష్ణారెడ్డి గారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# పార్టీకి చెడ్డపేరు తీసుకోచ్చే వారిపై వేటు తప్పదు

**కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.**

**ములుగు అక్షిత బ్యూరో,**



పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చే నాయకులపై వేటు తప్పదని కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు జయరాం రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో కొందరు కాంగ్రెస్ నాయకులపై అవినీతి ఆరోపణలు రావడం తో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు పూర్తి విచారణ చేయించి మంత్రి సీతక్కకు, పార్టీ కి చెడ్డపేరు తీసుకొస్తే ఎంతటి వారైనా ఎంత పెద్ద నాయకుడైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన, కాంగ్రెస్ పార్టీ బిక్షం పేట గ్రామ అధ్యక్షులు కాటూరి నాగయ్య తీరు మారలేదు అదే ఊరు లో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాం అని పైసలు వసూల్ చేశారు. ఆధారాలు ఉండటం తో అధిష్టానం నిర్ణయం మేరకు నాగయ్య ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే ఎవరైనా పార్టీ పేరు వాడుకొని అక్రమ వసూళ్లకు పాల్పడిన, అవినీతి కార్యక్రమాలు చేసిన ప్రజల దగ్గర డబ్బులు అన్యాయం గా తీసుకున్న వారిపై కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి తెలిపారు.

# అడ్డగూడూరు మండలంలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫారాలు

**ట్రాన్స్ఫార్ల చుట్టూ రక్షణ వలయాలను ఏర్పాటు చేయాలి**

**విద్యుత్ ట్రాన్స్ఫారాల చుట్టూ పిచ్చి మొక్కలు**

**ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారాలను గ్రామ శివారులో అమర్చాలి**





**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు మండల కేంద్రంలో మర్రిగడ్డ కురుమ సంఘం వద్ద ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫర్మర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ఫ్యూజ్ బాక్స్ వైర్లు చేతికి అందేవిధంగా ఉండడంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాం దోళన చెందుతున్నారు. పలుమార్లు వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పురవ్వలు ఎగసిపడుతున్నాయని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ ఇండ్ల మధ్యనే ఉండడం కారణంగా కాలనీవాసులు తిరిగే సమయంలో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు సంభవిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసి, ట్రాన్స్ఫర్మర్ ను పైకి లేపి ప్రమాదకరంగా కిందికి ఉన్న ట్రాన్స్ఫారాలను ప్రమాదాలు జరగకుండా ఎత్తులో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.గ్రామం మధ్యలో ఉన్న ట్రాన్స్ఫారాలను గ్రామ శివారులో ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బీడీ కాలనీలో స్వచ్ఛత పరిశుభ్రత పై అవగాహన

చేర్యాల, అక్షిత ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్షాకాల ముందస్తు జాగ్రత్తలల్లో భాగంగా 100 రోజుల కార్యక్రమంలో గురువారం చేర్యాల మున్సిపాలిటీ 5 వ వార్డు బీడీ కాలనీ లో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్ మరియు సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు ఆఫీసర్ బావనా ఋషి, మరియు మున్సిపల్ సిబ్బంది తో కలిసి వాటర్ ట్యాంక్ క్లీనింగ్ బ్లీచింగ్ చేసిన అనంతరం కాలనీ ప్రజలకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేయడం జరిగింది.



# దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడి దాడి

**-దాడిచేసిన వారిపై అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలి**

**తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడి దాడి దుర్మార్గచర్య అని దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి డిమాండ్ చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పేదలైన చిప్పలపల్లి అచ్చయ్య పిచ్చయ్య అన్నదమ్ములకు 12.30ఎకరాల ఇనాం భూమిని ఇచ్చారు. అందులో కొంత భూమి అమ్ముకోవడం కొంత ఆక్రమణకు గురికావడం జరిగిందని వారు ఆరోపించారు.అందులో చిప్పలపల్లి శ్రీనివాసరావు తన తండ్రికి ఇచ్చిన 34 కుంటల భూమిని జూన్ 14న ఉదయం 10గంటల సమయంలో బాగు చేసుకుంటుండగా మాదిగోడా మా భూముల పక్కన నీకు భూమి ఎక్కడుందిరా అంటూ పేరుతో నానా భూతులు తిడుతూ కులం తక్కవ వారు అంటూ అగ్రకులానికి చెందిన వారు చిప్పలపల్లి శ్రీనివాసరావు పై గడ్డపార కర్రలతో దాడిచేసి కాలు ఇరగ్గొట్టారన్నారు. శ్రీనివాసరావు భయంతో ఇతరుల సాయంలో స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఫిర్యాదుచేసిన పట్టించుకోలేదన్నారు. సాయంత్రం 6 గంటల సమయంలో శ్రీనివాసరావు తమ్ముడు ఆటో డ్రైవర్ చిప్పలపల్లి ఆనందరావును కొట్టారు. మరలా ఫిర్యాదుచేసిన పోలీసులు పట్టించుకోలేదన్నారు . మరుసటి రోజు జూన్ 15న మా వాళ్ళను ఎందుకు కొట్టారని అడిగినందుకు రేణుక లక్ష్మి ఈశ్వరమ్మ లను కూడా విచక్షణారహితంగా కర్రలతో మూకుమ్మడిగా దాడిచేస్తూ నానాబూతులు తిట్టుకుంటూ కొట్టారని బాధితులు ఆవేదనను వ్యక్తంచేశారు.జిల్లా అధికారులు విచారణచేసి దాడిచేసి గాయపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎస్సీ ఉపకులాల జేఏసి తెలంగాణ అధ్యక్షులు గవరవరపు డేవిడ్ రాజు దండోరా జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను ఆర్పిఐ పార్టీ రాష్ట్ర నాయకులు నకిరికంటి సంజీవరావు పరిశాల వెంకన్న కొండ వెంకన్న చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికల లత బాధితులు పాల్గొన్నారు.

# అక్రమంగా కేస్ అయిందని వ్యక్తి ఆత్మహత్యయత్నం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**





అక్రమంగా కేసు నమోదు చేయడంతో తీవ్ర మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన చేర్యాల మండలం తాడూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తాడూరు గ్రామానికి చెందిన ఈరు రాజు అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ భూమిని అతని తమ్ముడైన ఈరు రామకృష్ణ అక్రమంగా ఆక్రమించాలని చూస్తున్నాడు. ఇదే క్రమంలో కొద్ది రోజుల క్రితం రామకృష్ణ తన ట్రాక్టర్ తో దౌర్జన్యంగా రాజు పొలం గెట్టు దున్నుతుండగా రాజు, అతని భార్య రమ్య అడ్డుకోబోగా రామకృష్ణ వారిపై దుర్భాశలాడుతూ దాడి చేశారు. తన ఫోన్, కొంత నగదు డబ్బును రాజు తీసుకున్నాడని ఆరోపిస్తూ ఈ విషయంపై చేర్యాల పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశాడు. రాజుతో పాటు అతని భార్య రమ్య పై కేసు నమోదు అయ్యింది. తమపై లేనిపోని బధనాం పెట్టి అక్రమంగా కేసు నమోదు చేసారని తీవ్రమనోవేదనకు గురైన రాజు గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు అతన్ని హుటాహుటిన సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని ఈ సందర్భంగా అతని భార్య రమ్య మాట్లాడుతూ.. తన భర్త ఆత్మహత్యయత్నాని కారణమైన ఈరు రామకృష్ణతో పాటు ఈరు తిరుపతి, ఈరు రామలింగం, నర్రా విజయెందర్ రెడ్డిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

**ఉత్తమ్ మరెన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్**

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో తెలంగాణ భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి, విజన్ ఉన్న నాయకుడు,రాష్ట్ర ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తున్న స్థానిక శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిమానులు,యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఇందిరా చౌక్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. హుజూర్ నగర్ గ్రామ దేవత ముత్యాలమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హుజూర్ నగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టి మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. స్థానిక సబ్ జైల్లో ఖైదీలకు పండ్లు అందజేసి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, అట్లూరి హరిబాబు, సాముల శివారెడ్డి మరియు ఇతర పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భవిష్యత్తులో అనేక ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# అంత్యక్రియలకు కృష్ణ మూర్తి చారి ఆర్థిక సాయం

**, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం గ్రామ%శీ% విశ్వకర్మ కుటుంబానికి చెందిన హనుమంత చారి హటాన్మరణం చెందడం తో కంజర్ల కృష్ణ మూర్తి చారి ఫౌండేషన్ అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి చారి మృతుడి.అంత్యక్రియల కోసం 5 వేల రూపాయల అర్థక సాయం చేశాడు. సంఘం తరుపున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చాడు. విశ్వకర్మ సంఘం సభ్యులు, మృతుడి కుటుంబ సభ్యుల శోక సంద్రం మధ్య నిర్వహించిన అంతక్రియలకు హాజరయి నివాళ్లు అర్పించారు.



# జడ్పీ హెచ్ఎంగా గుడిపాటి కోటయ్య



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మండలంలోని జప్తివీరప్ప గూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులుగా గుడిపాటి కోటయ్యకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖా ధికారి బొల్లారం బిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు.శుక్రవారం ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం తోటి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తానన్నారు. విద్యార్థుల అభివృద్ధిని నిరంతరం ఉపాధ్యాయులు కాంక్షిస్తా రని ఉపాధ్యాయులందరి సహకారంతో విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అయన అన్నారు. ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి కోటయ్యను ఉపాధ్యాయ బృందం యడవల్లి దామోదర్ రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జలరాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు అభినందించారు.

# బాల్యవివాహాలకు బాలలే అడ్డుకట్ట వేయాలి

**ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బాల్య వివాహాలకు బాలికలే అడ్డుకట్ట వేయాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబీవీ)లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల సాధికారితపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మమత మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత గురించి, ఋతుక్రమ సమస్యల గురించి



బాల్యవివాహాల నివారణ అంశాలపైన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండే వరకు, అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని, ఆ విధంగా కాకుండా సరయిన వయస్సు రాకముందు వివాహం చేసుకుంటే వివిధ రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిల్లలు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని అవగాహన కల్పించి, సమాజంలో సమస్యల గురించి వివరించి వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని వివరించారు. బాలికలకు సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ పైన అవగాహన కల్పించారు పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, బాలికలు ఎదుర్కొనే ఋతుక్రమ సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. బాలికలు శ్రద్ధగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొంది, లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని అవగాహన కల్పించారు. ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడుతూ బాలికల వ్యక్తిగత పరిశుభ్రత గురించి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలు, సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఐసిపీఎస్ నుండి వెంకన్న మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నంబర్ 1098 గురించి, పిల్లలపైన లైంగిక నేరాల నుండి రక్షణ (పోస్కో)చట్టం గురించి, మాదక ద్రవ్యాల నివారణపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.రాధిక కెజిబివి ఉపాధ్యాయులు గీత, కృష్ణవేణి, కె.నాగమణి, ఆర్.పద్మ, అరుణ, మహేశ్వరి, దుర్గ, శోభారాణి, విజయ నిర్మల, మిర్యాలగూడ జడ్పి బాలికల ఉన్నత పాఠశాల టీచర్ స్రవంతి ఎఎన్ఎం కె.భవాని, ఆశా వర్కర్స్-వెంకటరమణ, రుక్మిణి, అరుణ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత అవంతిపురం అంగన్వాడీ టీచర్ అంజలి బాలికలు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# కథే అన్నిటికన్నా పెద్దది

నలభై ఏండ్ల సినీ కెరీర్‌లో వంద సినిమాల మైలురాయికి చేరువయ్యారు అగ్రనటుడు నాగార్జున. ఈ ప్రయాణంలో ఎన్నో అపూర్వ విజయాలు ఉన్నాయి. ఎవరికీ సాధ్యంకాని రీతిలో క్లాసిక్ చిత్రాలకు చిరునామాగా నిలిచారు. ప్రయోగాలు, పాన్ ఇండియా ట్రెండ్ అనే మాటలు అంతగా వినిపించని రోజుల్లోనే ఆ దిశగా అడుగులు వేసి విజయాలు దక్కించుకున్నారు. ఆయన ధనుష్‌తో కలిసి నటించిన తాజా పాన్ ఇండియా చిత్రం 'కుబేర' నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. శేఖర్‌కమ్ముల దర్శకుడు. ఈ సందర్భంగా నాగార్జున పంచుకున్న విశేషాలు..నేను సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉంటాను. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఎలాంటి ఖాతాలు లేవు. ట్విట్టర్‌లో ఎప్పుడో ఒక పోస్ట్ పెడతాను. మళ్లీ దానివైపు కూడా చూడను. సోషల్ మీడియా తాలూకు ఫేక్, పెయిడ్ పబ్లిసిటీని నేను నమ్మను. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటున్నా కాబట్టే మనసు హాయిగా ఉంది (నవ్వుతూ). నా దృష్టిలో సోషల్ మీడియా అన్నది పెద్ద భూతం. ఫేస్‌బుక్‌లో నా అఫీషియల్ అకౌంట్ టిక్ మార్క్‌తో ఫ్యాన్స్ ఓ పేజీని నడుపుతున్నారు.నా దృష్టిలో పెద్ద సినిమా అని ప్రత్యేకంగా ఏమీ ఉండదు. ఇప్పుడు అన్నిటికంటే కథే పెద్దది. అలాగే రికార్డులు కూడా శాశ్వతం కాదు. అవి బ్రేక్ అవుతూనే ఉంటాయి. పెద్ద సినిమాలు ఎన్నో ఫ్లాప్ అయిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి అలాంటి విషయాలను నేను పెద్దగా పట్టించుకోను. మంచి పాత్రలపైనే దృష్టి పెడుతున్నా. రేపొద్దున ఎవరైనా దర్శకుడు అద్భుతమైన కథ చెబితే కమెడియన్ రోల్ చేయడానికి కూడా వెనుకాడను.



# మెగా ఫోన్ పట్టనున్న చందమామ?

నటి కాజల్ అగర్వాల్ మెగా ఫోన్ పట్టనున్నారు. కెరీర్ పీక్స్ ఉన్నప్పుడే తన చిరకాల మిత్రుడు గౌతమ్ కిచ్లుని పెళ్లాడేసి, వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఈ అందాల చందమామ.. 'భగవంత్ కేసరి'తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలపెట్టారు. ఆ సినిమా ఘన విజయం సాధించినా ఆ క్రెడిట్ అంతా బాలకృష్ణ, అనిల్ రావిపూడిల ఖాతాలో పడిపోవడంతో కాజల్‌కి మాత్రం ఆ స్థాయి అవకాశం మళ్లీ రాలేదు. ఈ నెలలోనే ఆమె పార్వతీదేవి పాత్రలో నటించిన 'కన్నప్ప' చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు దశాబ్దాల తన అనుభవాన్నంతా క్రోడీకరించి, ఓ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించేందుకు కాజల్ సిద్ధమయ్యారని బీటౌన్ టాక్. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికార ప్రకటన విడుదల కానుంది.



# సిద్ శ్రీరామ్‌కు గద్దర్ ఫిల్మ్ అవార్డు

## - 'నిజమేనే చెబుతున్నా' పాటకు ఈ అవార్డు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అందజేసిన గద్దర్ ఫిల్మ్ అవార్డులలో సిద్ శ్రీరామ్ ఆలపించిన 'నిజమే నే చెబుతున్నా' పాటకు ఉత్తమ నేపథ్య గాయకుడు అవార్డు లభించింది. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా సిద్ శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకులు నన్ను తమలో ఒకరిగా భావించి చూపిస్తున్న ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడిగా అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తెలుగులో పాటలు పాడటం ఆరంభించి దశాబ్దం అయిందన్నారు. ఇది ఒక అద్భుతమైన ప్రయాణం అన్నారు. ఈ గుర్తింపు నాకు చాలా ప్రత్యేకమైనదన్నారు. 'ఊరు పేరు భైరవకోన' చిత్రం 2024లో విడుదలైంది. అందులో ఈ పాట భారీ విజయం సాధించింది. అద్భుతమైన సాహిత్యం, హృదయాన్ని హత్తుకునే స్వరం ఈ పాటను అత్యుత్తమంగా నిలిపింది. దీనిని యూట్యూబ్‌లో 174 మిలియన్లకు పైగా చూశారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ విప్లవ కవి గద్దర్ పేరు మీద ఏర్పాటు చేశారు. ఈ అవార్డులను తెలుగు సినిమా పరిశ్రమలో విశేషంగా నిలిచిన సినిమాలు, నటీనటులు, ఇతర విభాగాలను గౌరవించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్‌కు తెలుగు సినీ పరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. సిద్ శ్రీరామ్ ఈ సంవత్సరంలో తన కొత్త మ్యూజిక్ వెంచర్ ది హైబ్రిడిస్ట్ (వార్నర్ మ్యూజిక్ ఇండియాతో కలిసి) రెండు సింగిల్స్ విడుదల చేశారు. అందులో ఒకటి శివనార్ అనే భక్తి గీతం, రెండోది కన్నే / ఎన్ కథా అనే తెలుగు, తమిళంలో విడుదల చేశారు. ఈ రెండు గీతాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# ఆర్థిక సహాయం

## బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం



**లింగాల జూన్ 20( అక్షిత న్యూస్)**

బీజేపీ మండల ఉపాధ్యక్షులుమాజీ సర్పంచ్ బాలగురువయ్యలింగాల, మేజర్ న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన చెంచు గిరిజన బాధిత కుటుంబాని పరామర్శించి బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం ఆర్థిక సహాయాన్నిశుక్రవారం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలోని రాంపూర్ చెంచుపెంటలో నిమ్మలపెద్ద బాలమ్మ మృతిచెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం శుక్రవారం బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బీజేపీ మండల ఉపాధ్యక్షులు బాలగురువయ్య , చిన్న బయన్న ,శివ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



**అక్షిత దుబ్బాక ప్రతినిధి:**

పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని వీరారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు పాపని ఆంజనేయులు అన్నారు. శుక్రవారం దుబ్బాకలో మంత్రి వివేక్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లతో పేద ప్రజల ముఖంలో సంతోషం వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు శాతం రాము, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

## షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ క్షితిజకు వినతి

## టిఎస్ఎస్ఏ, రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు దామల సత్యం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూలు కులాల సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనాల మరమ్మత్తులు, చేపట్టి ఖమ్మం జిల్లాలో నూతన అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయాలని శుక్ర వారం షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ జె. క్షితిజ,జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిలకు వినతి అందజేసినట్లుటిఎస్ఎస్ఏ, రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు దామల సత్యం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ షెడ్యూలు కులాల వసతి గృహలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య లు, కావాల్సిన వసతులు కల్పించి విద్యార్థులకు వసతి గృహాలలో చేరెందుకు అప్లికేషన్లు తీసుకొని అప్లోడ్ చేసి వసతి గృహాలలో జాయిన్ చేసుకోవాలని కోరారు. షెడ్యూలు కులాల వసతి గృహలలోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాలలో సీట్లు ఇవ్వాలని తక్షణమే విద్యార్థులకు ఉపయోగపడేలా చర్యలు ఉండాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో దామాల సత్యం,కొప్పుల రామారావు,రఘు. రవి,తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## ఆశా వర్కర్లు సమ్మె నోటీస్ అందజేత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. జులై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఆశ వర్కర్లు పట్టణంలోని బంగారుగడ్డ పిహెచ్సి ఆరోగ్య కేంద్రంలో సమ్మె నోటిస్ వైద్యాధికారికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని కోరారు. ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకోవాలని కోరారు. ఆశ వర్కర్లను మూడవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఒకటే పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగలక్ష్మి, మల్లేశ్వరి, నిర్మల, వసంత, పిచ్చమ్మ, జాహీద, మహిమూదా, సుజాత, సుభాషిని, నాగమణి పాల్గొన్నారు.

# సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

## ఇంకా విడుదల కాని రూ. 1,161 కోట్లు బోనస్ మొత్తం

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



:సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. సన్ ఫ్లవర్ కొనుగోలు పూర్తయి 75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతున్నది. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ఫ్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వేస్తామని ప్రగల్భాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రో÷–డడెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్దాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామిల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ఫ్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ





## విమానాశ్రయంలో గవర్నర్, చంద్రబాబు స్వాగతం

**విశాఖపట్నం అక్షిత ప్రతినిధి :**

)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విశాఖకు చేరుకున్నారు. అంతర్జాతీయ యోగాలో పాల్గొనేందుకు ఒడిశా నుంచి నేరుగా విశ్శాఖకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. శనివారం విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడ నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బసచేస్తారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగాసనాల్లో పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు దిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.





# యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## ప్రజలకు సిఎం చంద్రబాబు పిలుపు

ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని సిఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇందులో అందరూ పాల్గొని మన ఐక్యత చాటాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం చేరుకున్నారు. జిల్లా నాయకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడారు. 'యోగా మన సంస్కృతి, మన సంపద. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే నుంచి దీనికి నాంది పలుకుదాం. ప్రధాని మోదీ సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్‌లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం. వారసత్వంగా వచ్చిన యోగాను మనమంతా ఆచరించటంతో పాటు భవిష్యత్ తరాలకూ అందిద్దాం' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం, 21 జూన్ 2025 పేజీలు : 8



## జలయోగాన్యాసంలో దిట్ట.. రాం రంగారావు



వార్త 8లో

# లక్ష్యం దిశగా చదవాలి

## పాఠం బోధించిన కలెక్టర్

భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందేందుకు విద్యార్థినిలు ఇంటర్మీడియట్ స్థాయి లోనే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సంవత్సరం కళాశాలలో నూతన ప్రవేశాలు, ఇదివరకు ఉన్న విద్యార్థుల సంఖ్య, తదితర వివరాలను, ఇటీవల కళాశాలలో చేపట్టిన మరమ్మతు పనులు, ఇతర అభివృద్ధి పనులను ప్రిన్సిపల్ సుధారాణి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

వార్త 2లో





## సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు

వార్త 8లో




## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు

వార్త 8లో



## సమస్యలకు తావివ్వొద్దు ..భూ వివాదాలకు చెక్

కలెక్టర్ విజయేందిర బోయి

వార్త 8లో

# మహిళా సంఘాలకు ఆసరా

పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతాం

కలెక్టర్ ఇలా త్రిపాఠి

వార్త 8లో






## ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

వార్త 8లో

# లక్ష్యం దిశగా చదవాలి

## పాఠం బోధించిన కలెక్టర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**





భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందేందుకు విద్యార్థినిలు ఇంటర్మీడియట్ స్థాయిలోనే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చెప్పారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ సంవత్సరం కళాశాలలో నూతన ప్రవేశాలు, ఇదివరకు ఉన్న విద్యార్థుల సంఖ్య, తదితర వివరాలను, ఇటీవల కళాశాలలో చేపట్టిన మరమ్మతు పనులు, ఇతర అభివృద్ధి పనులను ప్రిన్సిపల్ సుధారాణి ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. ఏ పాఠశాల నుండి వచ్చారని? పదవ తరగతిలో ఎన్ని మార్కులు వచ్చాయని ? జీవితంలో మీ ఆశయాలు ఏంటని ?అందుకు ఎలా కష్టపడుతున్నారని? అడుగుతూనే ఇంజనీరింగ్ లో మంచి కోర్సులు సంపాదించే ందుకు, అలాగే భవిష్యత్తులో మంచి మంచి కంపెనీలలో ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన మెళకువలను గురించి తెలిపారు.ఒక మంచి ఇంజనీర్ కావాలంటే చేయాల్సిన పనులను,అలాగే మంచి డాక్టర్ అయ్యేందుకు చదువులో ఎలాంటి పద్ధతులు అవలంబించాలో సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పలు విలువైన సూచనలు చేస్తూ ఇంటర్ స్థాయిలోనే ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకున్నట్లయితే భవిష్యత్తులో సమాజంలో ఒక ఉన్నత స్థానంలో నిలుస్తారని, అందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్మీ డియట్ బైపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినిలకు డిక్షనరీలను పంపిణీ చేశారు. కళాశాలలో ఖాళీ స్థలంలో విద్యార్థినిలు ఉదయం, సాయంత్రం వేలల్లో చదువుకునేందుకు, వేచి ఉండేందుకు గాను షెడ్ నిర్మాణానికై స్థలాన్ని పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్ సుధారాణితో పాటు , అధ్యాపక బృందం, తదితరులు ఉన్నారు.

# మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం.

## మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోనే కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు శుక్రవారం భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ తిరుపతమ్మ మాట్లాడుతూ నీతి నిజాయితీగా అవినీతి లేకుండా 30 సంవత్సరాల నుండి కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలే వారి కుటుంబ సభ్యులుగా భావించి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో



నడుపుతున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారిదేనని అన్నారు కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ పల్లపు శ్రీను గుండు లింగరాజు నాగరాజు వల్లపు శ్రీను గోపాల్ శ్రీను భూపాల్ శ్రీరామ్ సామాద్ శ్రీకాంత్ నాగభూషణం మౌలానా విజయ్ ఉన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర, సంతులిత, అభివృద్దే తన ధ్యేయం అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హెచ్ఏఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులు ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరిక పూడి గాంధీ తో కలిసి పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస త్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# మహిళా సంఘాలకు ఆసరా

## పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతాం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు వివిధ రకాల ఉత్పత్తులు, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన సహాయ ,సహకారాలను ప్రభుత్వ సంస్థల ద్వారా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టిటిడిసి కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ,పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్త సహకారంతో అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా) సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ రకాల వస్తువుల ఉత్పత్తి, పరిశ్రమల యూనిట్ ల ఏర్పాటు ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించి నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని , ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులు ఒక్కొక్కరుగా కాకుండా, ఒక సంఘంగా ఏర్పడి, ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి సంఘాలుగా ఏర్పాటై వివిధ రకాల యూనిట్ల తో పరిశ్రమల ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లయితే రుణాలతో పాటు, వ్యాపార నిర్వహణకు అవసరమైన మెళకువలు, పరిజ్ఞానాన్ని ఆయా సంస్థల ద్వారా అందించడమే కాకుండా పూర్తి సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇదివరకే అనేక రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్నందున వాటికి మార్కెటింగ్, బ్రాండింగ్ తో పాటు ,ఏ ప్రాంతంలో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తే మంచి ఆదాయం వస్తుందో, లాభసాటిగా ఉంటుందో అన్న విషయాలను అలీప్ సంస్థ తో పాటు, వివిధ రకాల కంపెనీల సహకారాన్ని తీసుకొని వారికి తోడ్పాటును అందించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిద్వారా మహిళలే సొంతంగా ఒక కంపెనీని ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగవచ్చని ఆమె సూచించారు. అందువల్ల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు నూతన వ్యాపారాలు, యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి , ఏపీ డి శ్రవణ్ కుమార్ ,అలీప్ సంస్థ సెక్రటరీ పద్మజ , కమిటీ సభ్యురాలు పద్మావతి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి లక్ష్మీ ప్రియ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్యాంసుందర్ తదితరులు, పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు.. సమాజాన్ని భ్రష్టు పట్టించకుండా చర్యలు తీసుకోవాలి...!!

## అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు...!!!

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!!!



**జనగామ, అక్షత ప్రతినిధి:**

మత్తు పదార్థాలు సమాజాన్ని భ్రష్టు పట్టించకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నార్కోటిక్స్ (మత్తు) పదార్థాల నియంత్రణ పై తీసుకుంటున్న చర్యలను సంబంధిత కమిటీ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... సమాజాన్ని భ్రష్టు పట్టించే మత్తు పదార్థాల అక్రమ రవాణా పై నిఘా పెంచాలని, అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేపట్టాలని... పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలో రైల్వే, బస్ స్టేషన్ లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. వైద్యపరంగా మత్తు వినియోగించడంలో తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ ఉండాలని వైద్యుల అనుమతి లేనిదే విక్రయాలను చేపట్ట రాదని డ్రగ్స్ పర్యవేక్షక అధికారులను ఆదేశించారు. పాఠశాలలో కళాశాలల్లో మాదకద్రవ్యాలపై కార్యకలాపాలు చేపట్టి యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. ఈనెల 26వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లు, కరపత్రాలతో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. నాషా ముక్త్ భారత్ 2020 ఆగస్టు 15న ప్రారంభించబడినందున, దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేస్తూ నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యకలాపాలను ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయ ప్రాంగణాలు %డ% పాఠశాలలపై దృష్టి సారించిందని తెలియజేసారు. అంతేకాకుండా తెలంగాణ



రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ 'మిషన్ పరివర్తన' కార్యక్రమాన్ని ప్రారంభించిందని... ఎన్ ఎం బి ఏ కింద అవగాహన కార్యకలాపాలను నిర్వహించడానికి కమ్యూనిటీ విద్యావేత్తలను నియమించిందన్నారు. జూన్ 26న "అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం %డ% అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగంతో సంబంధం ఉన్న ప్రమాదాలు, వ్యక్తులు, సమాజాల పై వాటి హానికరమైన ప్రభావాల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి సామాజిక న్యాయం %డ% సాధికారత మంత్రిత్వ శాఖ జూన్, 2025 మాసానికి సూచనాత్మక కార్యకలాపాల జాబితాను ప్రతిపాదించి నిర్వహించిన కార్యకలాపాలను ప్రతిరోజు సమీక్షిస్తూ... చర్యలు తీసుకుంటు న్నదన్నారు. నాషా ముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లా స్థాయిలో వారం రోజుల కార్యకలాపాల కోసం శాఖ సమగ్ర ప్రణాళికను రూపొందించిందని... తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ( ఐ జి ఏ ఎన్ బి), ప్రహరీ క్లబ్‌లు, సంబంధిత జిల్లాల్లోని కమ్యూనిటీ విద్యావేత్తలతో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. వ్యసనంతో సంబంధం ఉన్న తీవ్రమైన ప్రమాదాల గురించి అవగాహనతో పాటు విద్యను ప్రోత్సహించే వివిధ ప్రభావవంతమైన కార్యకలాపాలలో కమ్యూనిటీని చురుకుగా పాల్గొనేలా చేసి లక్ష్యంగా పెట్టుకోగా ఈ కార్యకలాపాలు పాల్గొనేవారికి పదార్థ దుర్వినియోగం యొక్క ప్రమాదాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య రహిత వాతావరణాన్ని సృష్టించే దిశగా సమిష్టి చర్యను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యం, విద్య, మహిళలు , శిశు సంక్షేమం, పోలీసు శాఖ ఈ రంగంలో పనిచేస్తున్న సంస్థల వంటి శాఖల ప్రతినిధులతో జిల్లా స్థాయి నాషా ముక్త్ అభియాన్ కమిటీలు జిల్లాల్లో అభియాన్‌ను నడిపించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాధాన్యతా క్రమంలో కార్యకలాపాలను చేపట్టడానికి జిల్లా స్థాయి నాషా ముక్త్ అభియాన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూన్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు చేపట్టే కార్యకలాపాలను వివరిస్తూ... జిల్లా స్థాయిలో కమిటీ సమావేశము 21వ తేదీన అంతర్జాతీయ యోగా సందర్భంగా క్రీడలు నిర్వహణ 22వ తేదీ న మాదకద్ర వేల ప్రభావిత ప్రాంతాల్లో అవగాహన కొరకు వర్క్ షాప్ లు సెమినార్లు స్కూల్స్ లోనూ కాలేజీల్లోనూ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే 23వ తేదీ మొక్కలు నాటడం కార్యక్రమంలో విద్యార్థులను పాల్గొనేలా చేయడం 24వ తేదీన సోషల్ మీడియా క్యాంపెయిన్ ఉంటుందని టీవీలలో లోకల్ చానల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టడం జరుగుతుందని 25 వ తేదీన స్కూల్ సెండ్ కాలేజీలలో కాంపిటీషన్, స్ట్రీట్ ప్లే వంటివి చేపట్టనున్నామన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు స్లొగన్స్ పై కాంపిటీషన్ నిర్వహిస్తామని అన్నారు 26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం చేపట్టి స్లొగన్స్ ర్యాలీలు నిర్వహించడం సంతకాలు సేకరణ ముఖ్య అతిధులచే ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపి రామ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్ జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య ఇంటర్ విద్య అధికారి జితేందర్ రెడ్డి ఏసిపి భీమ్ శర్మ వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు ఎక్సైజ్ అధికారిని అనిత డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.



# బిజెపి సీనియర్ నాయకులు కొండయ్య మృతి బాధాకరం



**నడిగూడెం ,జూన్ 20**

మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ముప్పా చిన్న కొండయ్య అనారోగ్యంకి గురై శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల బిజెపి రాష్ట్ర నాయకులు బొబ్బా భాగ్యరెడ్డి, బండారు కవిత రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యస్వంత్ కోదాడ నియోజకవర్గ నాయకులు కనగాల వెంకటరామయ్య, కనగాల నారాయణరావు,నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు బండారు వీరబాబు, ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్,ఉపాధ్యక్షులు నూకపంగు గురవయ్య, మండల యూత్ అధ్యక్షులు చెన్నకేసి గోపాలకృష్ణ, భూత్ అధ్యక్షులు పి నాగరాజు తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు.

# జిల్లా కి రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు...!

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గాలలో... అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేయాలని... సంకల్పించిందని ఇందులో భాగంగా జిల్లాలోని... జనగామ నియోజకవర్గానికి అలాగే స్టేషన్ ఘన్పూర్ నియోజ కవర్గానికి... అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూర య్యాయని...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని.. అందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏటీసీ లను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఐటీఐ లో ఎన్ సీవీ టీ అనుమతించిన ఇండస్ట్రీ 4.0 ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వా మ్యంలో ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల



స్థాపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థలు)ను ఎటీసీ (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్)లుగా అప్‌గ్రేడ్ చేసిందన్నారు. ఈ కేంద్రాలలో శిక్షణ పొందిన తర్వాత, యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చున్నారు.

# రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకం

## -రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి మయూరి సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఎక్స్టెండెడ్ ఎక్స్ క్యూటివ్ సమావేశం సుమారు 300 మంది జిల్లా అసెంబ్లీ మండల కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మన పని మనం చేసుకు పోవాలని పార్టీ తన పని తాను చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిపోతే అయినా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ఏ మాత్రం రాజీ పడకుండా అనుకున్న విధముగా అన్ని వాగ్దానాలు అమలు చేసుకుంటూ పోతుందని అన్నారు.ప్రతిపక్ష పార్టీ అదే పనిగా కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని దాన్ని మనం గ్రామ స్థాయిలో తిప్పి కొట్టాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ రాబోవు లోకల్ బాడీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీ తో గెలుపొందేలా కృషి చేయాలని అన్నారు. సీనియర్ల సలహాలు సూచనలతో నూతన కార్యవర్గం ముందుకు పోతున్నదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మారుమూల ప్రాంతాల్లో కి తీసుకెళ్లి పూర్తి



స్థాయిలో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.రాబోవు ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పటిష్ఠంగా ఉన్న దగ్గర యువజన కాంగ్రెస్ కే అత్యధిక సీట్లు వచ్చే విధాంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో కోట్లాడదామని అన్నారు.

జిల్లా ఇంచార్జి దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడానికి యువజన కాంగ్రెస్ ఒక ఫ్లాట్ ఫామ్ వంటిదని అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. యువజన కాంగ్రెస్ లో కొత్త పాత ఏమీ లేదని ఎవరికీ ఏ సాయం కావాలి అన్నా జిల్లా ఇంచార్జ్ గా ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.ప్రతి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పని చేసి మీరు చేసిన పని గుర్తు పెట్టుకునేలా చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చేసిన ప్రతి పని దాని ద్వారా రాష్ట్ర నాయకులు తెలిసే విధముగా సర్క్యులేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ ఖలీల్ పాషా బెజ్జం గంగాధర్ భానోత్ కొటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్ క్రాంతి బెల్లంకొండ శరత్ రాధాకృష్ణ ఉత్తేజ్ భూక్యా భద్రం కార్తీక్ అన్ని అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షులు మండల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వరంగల్ కోర్టులో బాంబులు పెట్టారంటూ అజ్ఞాత సమాచారం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం వరంగల్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపుల ఫోన్ కాల్ కలకాలం రేపింది. ఈ విషయానికి సంబంధించి సుబేదారి పోలీసులు కోర్టులో బాంబ్ స్క్వాడ్ చేత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ కేసు విషయమై ఆరు డిటోనేటర్లు విచారణ నిమిత్తం అక్కడ ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపినాయి. డిటోనేటర్లకు బాంబు బెదిరింపుకు ఏ విధమైన సంబంధం లేదని పోలీసులు అన్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు. కోర్ట్ ఆవరణలో బాంబ్ స్క్వాడ్, సుబేదారి పోలీసులు తనిఖీలు.కోర్టు ఆవరణలో భద్ర పరిచిన 6 డిటోనేటర్లు స్వాధీనం చేసుకున్నారు.ఆత్మకూరు కు చెందిన ఓ కేసు విషయంలో స్వాధీనం చేసుకున్న డిటోనేటర్లు.కొట్టుడుపోయిన కేసుకు చెందిన ఆరు డిటోనేటర్లను కోర్టు ఆవరణలో గుర్తించిన బాంబ్ డిస్పోజ్ స్క్వాడ్,బాంబ్ బెదిరింపు కాల్ కు ఈ డిటోనేటర్లకు ఎలాంటి సంబంధం లేదు అంటున్న పోలీసులు, కోర్టు సిబ్బంది.బెదిరింపు కాల్



చేసిన అజ్ఞాత వ్యక్తి కోసం విచారణ జరుపుతున్న పోలీసులు,గుర్తు తెలియని వ్యక్తి ఎవరు అనే కోణం లో పోలీసులు విచారణ చేపట్టారు చరవాణి నంబర్ సిగ్నల్ టవర్ ఆధారంగా నిందితున్ని పట్టుకుంటామని అన్నారు.దీని వెనుక ఏదైనా కుట్రకోణం దాగి ఉన్నదా అనే కోణం లో విచారణ ముమ్మరం చేసిన వరంగల్ పోలీసులు.

# కొండాపూర్ డివిజన్ బిజెపి జనరల్ సెక్రటరీగా రాజేందర్ రెడ్డి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

భారతీయ జనతా పార్టీ కొండాపూర్ డివిజన్ జనరల్ సెక్రెటరీగా క్రైలా రవీందర్ రెడ్డిని నియమిస్తున్నట్లు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోకొండాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ అరవింద్.నవీన్ రెడ్డి , అచ్యుత్ రెడ్డి, డివిజన్ మాజీ ప్రెసిడెంట్ ఆంజనేయులు , సాయి సుకుమార్ పటేల్, రాము యాదవ్ ,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అయినా పూర్ ప్రభుత్వ పాఠశాలకు 8సీసీ కెమెరాలు

**జియో వైఫై అందజేసిన తేలు ఇస్తారీ**

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లిమండలంలోని అయినా పూర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో చదువుకున్న గ్రామ యువకులు ప్రభుత్వ ఉద్యోగులుగా మరియు ఐటి వివిధ శాఖలలో పనిచేస్తున్న వారు మన పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలి అని అన్నారు. 30 వేల తో ఎనిమిది సీసీ కెమెరాలు జియో వైఫై ని డొనేట్ చేసిన మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉమ్మడి జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారీ.ప్రతి ఒక్కరి సహకారం అవసరం ప్రభుత్వ పాఠశాలకు అవసరం. అందరూ సహకరిస్తానే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయి. పాఠశాలప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి బాల నరసయ్య చేతుల కు 30 వేల తో 8 సీసీ కెమెరాలు మరియు జియో వైఫై అందజేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా తేలు ఇస్తారీ మాట్లాడుతూ గ్రామంలో ఈ పాఠశాలలో చదువుకున్న పై చదువులకు పోయి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి మంచి ఉన్నత స్థాయిలో ఉండి మరియు రకరకాల వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి పథంలో నడుస్తున్న అయినా పూర్ యువత గ్రామ పెద్దలు అందరూ ప్రభుత్వ పాఠశాలలపై శ్రద్ధ చూపి పాఠశాల పరిస్థితులను బట్టి పాఠశాలకు సహకారాలు అందిస్తూ మన గ్రామాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకు పోవడం కోసం అందరూ కలిసి రావాలని కోరడం జరుగుతుంది. ఈ సంవత్సరం మన ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటుపాఠశాలకు దీటుగా నడిపిస్తున్నారు. కాబట్టి గ్రామ రైతులు అందరూ మన పాఠశాలపై శ్రద్ధ చూపాలని కోరడం జరుగుతుంది. ఇప్పుడు ఇంకా కొన్ని పాఠశాలకు అవసరాలు ఉన్నాయి వాటికి తగ్గట్టుగా మీరందరూ తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, రస్లాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమట్ల స్వామి,మల్లయ్య సాయిలు,ఎల్లయ్య, రమేష్ సుధాకర్,మల్లం బాలయ్య, నర్సింలు,సత్తయ్య, నర్సింలు, కనకయ్య,రవీందర్, బాలచందర్, ఎండీ గోరేమియా, దండు నరసింహులు, రమేష్ యాదయ్య, ఎండి బహదూర్, కరోబార్ నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,భాస్కర్ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలకు పూర్తయిన ఏర్పాట్లు

**-ఆర్టీసీలో మరో సమరశీల ఐక్యపోరాటానికి వేదిక కానున్న మహాసభలు**

**-అతిథులకు ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్న ఖమ్మం గుమ్మం**

**-ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు**

**-ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేటి నుంచి రెండు రోజులపాటు జూన్ 21,22 తేదీలలో (నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,ఎర్రా శ్రీకాంత్ ప్రాంగణం) ఖమ్మం లోని ఐఎంఐ హాల్లో జరగనున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర నాలుగవ మహాసభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని మహాసభలకు హాజరయ్యే అతిథులకు ప్రతినిధులకు ఖమ్మం గుమ్మం సాదర స్వాగతం పలుకుతోందని ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు.శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మంలోని సిహెచ్ వి రామయ్య స్మారక భవనంలో రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన మహాసభల ఆహ్వానసంఘం సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ మహాసభల జయప్రదం కోసం కార్యకర్తలు వాలంటీర్లు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.తోరణాలు,జెండాలు ప్లెక్సీలు బ్యానర్లతో అలంకరణ కార్యక్రమాలు చేస్తున్నారని ఆహ్వాన సంఘం తరఫున మహాసభలకు హాజరయ్యే అతిథులకు ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్నామని ఆయన తెలిపారు.రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఎంపికైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులందరూ మహాసభలకు హాజరవుతున్నారని ప్రారంభసభలో ఆర్టీసీలోని అన్ని ప్రధాన సంఘాల నుండి నాయకులు పాల్గొంటున్నారన్నారు.ఆర్టీసీ లోని అన్ని ప్రధాన సంఘాల నాయకులు రాకతో ఆర్టీసీలో సంపూర్ణ జేఏసీ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందనే ఆశాభావాన్ని ఆర్టీసీ కార్మికులు ఆశిస్తున్నారని అందువలన ఆర్టీసీ లోని అన్ని కార్మిక సంఘాలు కార్మిక సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఏకతాటిపై నిలిచి ఒకే జేఏసీగా ఏర్పడాలన్న ఆర్టీసీ కార్మికుల ఆకాంక్షలు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభల వేదికగా నెరవేరుతాయని ఆర్టీసీ కార్మిక వర్గం ఆకాంక్షిస్తున్నట్టు లింగమూర్తి పేర్కొన్నారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు శనివారం ఉదయం పతాకావిష్కరణ చేస్తారని,మహాసభలో ప్రారంభోపన్యాసం అఖిలభారత రోడ్ రవాణా కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య చేస్తారని తెలిపారు.ప్రారంభ సభలో వక్తలు గా సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తమిళనాడు రాష్ట్ర రవాణా రంగం నాయకులు ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జాతీయ కార్యదర్శి అర్ముగనయనార్ వర్కింగ్ ఉమెన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్.వి.రమ ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. సుందరయ్య అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొంటున్నారని సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి ప్రవేశపెడతారని లింగమూర్తి పేర్కొన్నారు.ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ మాట్లాడుతూ మహాసభ జయప్రదం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మహాసభలలో అనేక కార్మిక సమస్యలపై చర్చలు,తీర్మానాలు ఉంటాయని సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ కమిటీ ఉపాధ్యక్షులు వి.సురేష్,ప్రచార కార్యదర్శి తోకల బాబు ఖమ్మం డిపో కమిటీ నాయకులు వి.సురేష్ ఎం.బాబు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి.

**కె ఈశ్వరరావు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:


దేశం లోని పెట్టుబడి దారుల కొరకు కోట్లాది మంది కార్మిక వర్గాన్ని బలిచేస్తూ తెచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఈశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు సీఐటీయూ జిల్లా కార్యాలయం లో జరిగిన సీఐటీయూ జిల్లా వర్క్ షాప్ లో ఈశ్వరరావు మాట్లాడుతూ కేంద్రము అధికారం లోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ఈ పదకొండు సవంత్సరాల కాలం లో కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే పనిలో మోదీ ప్రభుత్వం ఉందన్నారు. అందుకే బ్రిటిష్ ప్రభుత్వం కాలం లో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పోరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్ కోడులను తేవడం చూస్తే మోదీ ప్రభుత్వం కార్మికుల పక్షం కంటే పెట్టుబడి దారుల కొరకు ఎక్కువగా పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న పది జాతీయ కార్మిక సంఘాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, అసోసియేషన్ లు, కలిసి బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై సమ్మెకు పిలుపు నివ్వడం జరిగిందని వారు తెలిపారు.దేశం లో ఉన్న రాజ్యంగ సంస్థలను ధ్వంసం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు, కార్పోరేట్ కంపెనీలకు ధార దత్తం చేస్తున్నారన్నారు ఈశ్వరరావు అన్నారు. జూలై 9 వ తారీఖున జరిగే సార్వత్రిక సమ్మె ప్రతి ఒక్క కార్మికులు కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ యొక్క సమావేశం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, సిఐ టియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ, సహాయ కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి, రణపంగి కృష్ణ, వి, సాయి కుమార్, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మ, మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గీత, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ అద్యక్షుడు ఏర్పులఅమ్మయ్య,బచ్చలిక ూరస్వరాజ్యం,ంామ్మూర్తి ,ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 22 న విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

**-నిర్వాహకుడు డా.వలబోజు లక్ష్మీనరసింహ చారి**





**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఈ నెల 22 న విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు డా.వలబోజు లక్ష్మీనరసింహ చారి తెలిపారు.పరిచయ వేదిక ఖమ్మం నగరం ఇల్లెందు రోడ్డు కైకొండాయిగూడెం స్టేజి దగ్గర నిర్వహిస్తున్నామని రెండు రాష్ట్రాల విశ్వబ్రహ్మణ సోదర సోదరీ మణులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేయ్యడాని గోవా లాంటి ట్రిప్పులకు వెళ్ళడంకంటే జీవీత భాగస్వామిని పరిచయం చేసుకోవాడనికి వివాహ పరిచ వేదికలకు వెళ్లటం శుభం. పరిచయ వేదికకు హాజరయ్యే వారు రిజిస్ట్రేషన్ పీజు 516/- తప్పనిసరిగా చెల్లించాలని ఆసక్తి కలవారు పరిచయ వేదికకు హాజరై జీవిత భాగస్వామిని ఇంతకీ చేసుకొని జీవితాంతం సుఖంగా ఉండాలని కోరారు. ఇతర వివరాలకు ఈ క్రింది నెంబర్లను 8500275922 / 8522831978 సంప్రదించాలని తెలిపారు.

# ప్లాంట్స్ గివింగ్ డే సందర్భంగా మొక్కల పంపిణీ

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ అధ్వర్యంలో ఈ రోజు ప్లాంట్స్ గివింగ్ డే సందర్భంగా విద్యార్థులకి ఫలాలు, నీడ ఇచ్చే మొక్కలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపిడిఓ డి. జితేందర్ రెడ్డి, మండల విద్యాధికారి %ഥ% పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి.స్వామి రాజ్ సమక్షంలో జిల్లా కో ఆర్డినేటర్ బత్తుల గణేష్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకి ఎంపిడిఓ, విద్యాధికారి, తదితరులు చేతుల మీదుగా



మొక్కల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ నిరంజన్ అలీ, ఉపాధి హామీ ఏపిఓ పరుషరాములు, ఇంజనీర్ బి.విక్రమ్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, లీగల్ సెల్ కానుగంటి శ్రీశైలం, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి...! .

## గ్రామాలను దండోరోద్యమ కేంద్రాలుగా మలచాలి...

## ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిన అన్ని కులాలకు కృతజ్ఞతలు తెలుపుతాం...

## దేశవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజల కోసం ఉద్యమిస్తాం...

## బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇంచార్జ్...!!! .





**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జూలై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహి ంచాలని... దండోరా జెండాను ఆవిష్కరించి...అన్ని కులాల పెద్దలను సత్కరించి...కృతజ్ఞతలు తెలపాలని... ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసి... విజయం సాధించడం జరిగింది. ఈ పోరాటానికి అన్ని కులాలు మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రేయోభిలాషులుగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ... సత్కరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిందని అన్నారు. గుండె జబ్బుల చిన్నారుల ఉచిత ఆపరేషన్ల కోసం, ఆరోగ్యశ్రీ పథకం కోసం, వికలాంగులు..వృద్ధులు..వితంతువుల పెన్షన్ల కోసం... ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం... తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం... మహిళలపై అత్యాచారాలను అరికట్టడానికి... ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని... పాలకుల మీద పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఈ ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు. సుదీర్ఘ కాలం ప్రజల్లో ఉండి అన్ని వర్గాలకు ఉద్యమం ద్వారా సేవ చేసినందుకే మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ పురస్కారం... దక్కిందని అన్నారు. ఈ అవార్డు మాదిగ జాతికి దక్కిన గౌరవమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ముందుకు సాగుతామని అన్నారు. జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు. నూతన కమిటీలు, ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి పెద్ద ఎత్తున వేడుకలు చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పి జనగామ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవిందర్, ఎంఎస్పి నాయకులు అల్వాల నర్సింగ్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, అల్వాల రాజు, నల్ల అంజయ్య , అల్వాల అనిల్, తుడుం రాజ్ కుమార్, పాకాల కుమారస్వామి, అల్వాల బాలరాజు, కనకయ్య, కొల్లూరి సంపత్ అల్వాల విజయ్ బెడ బుడగ జంగం మండల అధ్యక్షులు సిరిపాటి రాందాస్,చింతల పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు మహిళా రక్షణ చట్టాల గురించి అవగాహన



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ నిర్వహించే విధులు, రికార్డ్స్ గురించి అవగాహన కల్పించిన కొమరవెల్లి ఎస్ఐ రాజు. ఈ సందర్భంగా ఫిర్యాదు ఎలా స్వీకరిస్తారు,కేసు నమోదు,ఎఫ్ఐఆర్, ఒక వ్యక్తి పై కేసు నమోదు అయితే ఎన్ని రికార్డులలో అతని పేరు ఉంటుంది, పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ ఎలా జరుగుతుంది. పోలీసులు నిర్వహించే విధులు పెట్రోల్ కార్, బ్లూ కోల్ట్స్, రైటర్, సెక్షన్ ఇన్చార్జి విధులు, డయల్ 100 కాల్ వస్తే పోలీసులు ఏ విధంగా సంఘటన స్థలానికి చేరుకుంటారు, ప్రజల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థి దశలో ఏదైనా కేసు నమోదు అయితే ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉండదు అని మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకుంటే సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని అవగాహన కల్పించారు. పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ గురించి కూడా అవగాహన కల్పించారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభ సందర్భంగా జెండా ఆవిష్కరణ

కొమురవెల్లిఅక్షితన్యూస్:

కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ లో జరగబోయే ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ ఎఫ్ ఐ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. దాని అనంతరం ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కార్యదర్శి కర్రోల లెనిన్ రాజ్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్18వ అఖిల భారత మహాసభలు 2025 జూన్ 27 నుండి 30 వరకు కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ పట్టణంలో నిర్వహిస్తున్నాము, ఈ సమావేశాలకు దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాలు, సెంట్రల్ యూనివర్సిటీల నుండి విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారు. భారత దేశంలో 50 లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉంది. దేశంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిత్యం పోరాడుతున్నది. ప్రస్తుత కేంద్ర పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చుతున్నారు. అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారు. సిలబస్ మార్పులు చేసి మతతత్వ విధానాలు, మూఢనమ్మకాలు పెంచేలాగా మార్పులు చేస్తున్నారు. విదేశీ యూనివర్సిటీలను. ఆహ్వానిస్తున్నారు. కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భరత్, చరణ్, ప్రణీత్,అజయ్,కార్తీక్,భాను, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# సోమారం గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి,ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల మండలం,సోమారం గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి,ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నిర్ణయం మేరకు జులై 7న వార్షికోత్సవం సందర్భముగా అన్ని గ్రామ మండలాల్లో నూతన కమిటీ ఏర్పాటు చేసుకొని, ప్రతి గ్రామంలో జెండా దిమ్మెను ఏర్పాటు చేసి, జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ 31 సంవత్సరాల అయినందున అదే రోజున మన జాతి అధినేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు కాబట్టి, ఏబిసిడి వర్గీకరణ మాదిగ జాతికి అంకితం చేస్తూ,రాజ్యాధికారం కలను సాధించుటకు అన్ని కులాలను ఏకం చేసి పోరాడాలని పిలుపునిస్తూ, నేరేడుచర్ల మండల ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్,మాదిగ అధ్యక్షతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా పెద్దపంగ కరుణాకర్,మాదిగ,ఉపాధ్యక్షుడు నకరికంటి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి పాల్వాయి వెంకన్న,అధికార ప్రతినిధి పెద్దపంగా వంశీ,కార్యదర్శి పాలవాయి ఆదిత్య,సహాయ కార్యదర్శిగా దోరెపల్లి వెంకన్న,ఎంఎస్ పి గ్రామ అధ్యక్షులు పాల్వాయి ఉదయ్ వెంకన్న,సాగర్,చార్లీస్,నాగరాజు,ప్రవీణ్,సులేమాన్,సంజయ్ కుమార్,విజయ్,కరుణాకర్ ,చింటూ,విజయ్, జక్కర్,చిన్ని, దోరెపల్లి వెంకన్న,దయాకర్,పెద్దపంగా భార్గవ్,నందిపాటి రాజేష్,పాల్వాయి సంజయ్ కుమార్,సన్నీ పాల్గొనడం జరిగింది.



# 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచి స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి తన్నీరు రాంప్రభు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, కల్పిస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీ ప్రకారం బీసీలోని కులాలు సంఘటితమై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత 42 శాతం రిజర్వేషన్లు అమలు పరుస్తామని చెప్పి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం పెడితే అన్ని రాజకీయ పార్టీలు ఆ బిల్లును ఆమోదించడం జరిగిందని, ఆమోదించినటువంటి బిల్లును పార్లమెంటుకు పంపిస్తే కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లును పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి గారితో అపాయింట్మెంట్ తీసుకుని తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ పార్టీ



నాయకులను ప్రజాసంఘాల నాయకులను, కుల సంఘాల నాయకులను, ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం పై చర్చలు జరిపి ఒత్తిడి తీసుకురావడం వల్ల కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని సగభాగం ఉన్నటువంటి బీసీ లు ప్రజాప్రతినిధులతో పాటు అన్ని రంగాల్లో అవకాశాలు లభిస్తాయని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం , జిల్లా నాయకులు ముద్దంగుల యాదగిరి పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్,అక్షిత బ్యూరో:**

ఎంజీఎం దవాఖానలో రోగులకుమెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి ఐసీసీయు, పిడియాట్రిక్స్, జనరల్, ఓ పి, పేషెంట్ అటెండెంట్స్ నిరీక్షణ గది,తదితర విభాగాలనుపరిశీలించారు. దవాఖానల్లో మౌలిక వసతులు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సూపరింటె ండెంట్ డాక్టర్ కిశోర్, ఆర్ఎంవో, విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు.సుమారు మూడు గంటల పాటు ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య అధికారులతో క్షేత్ర స్థాయిలో కలియతిరిగి ఆసుపత్రి, పరిసరాలు, పారిశుద్ధ్యం పరిశీలించి సమస్యలు తెలుసుకొని పరిష్కరణకు తగు సూచనలు చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాంటీన్ ను ఇతర స్థానానికి మార్చాలని, అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి అందుతున్న వైద్యం పట్ల తెలుసుకున్నారు. హృదయ చికిత్స విభాగంలో అమర్చిన కంప్లైంట్ బాక్స్ ను కలెక్టర్ తెరవగా, సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని , సిబ్బంది దురుసుగా వ్యవహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొనగా కలెక్టర్ తీరును మార్చుకొని మానవతా దృక్పథంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు సిబ్బందికి ఐడి కార్డులు ఉండాలన్నారు. దవాఖాన ఆస్తుల రక్షణ, రోగుల భద్రతా విషయంలో సెక్యూరిటీ సంస్థ బాధ్యత వహించాలని, జూనియర్ డాక్టర్లతోపాటు సెక్యూరిటీ, శానిటరీ, పేషెంట్ కేర్ సిబ్బందికి వేర్వేరుగా భద్రతా అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంజిఎం పర్యవేక్షకులు కిశోర్, డి ఎం హెచ్ ఓ, ఎంపిడిసిల్ డీఈ మల్లికార్జున్, డిబిసిడిఓ పుష్పలత,ఆర్ ఎం ఓలు,వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.






# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎస్టీ (లంబాడి) లకు అవకాశం ఇవ్వండి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**



లంబాడీ అంటేనే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే లంబాడీ అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ధరావతు రామోజీ నాయక్ అన్నారు . తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎస్టీ లంబాడీలకు అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అంటే లంబాడి లు , లంబాడి అంటే కాంగ్రెస్ పార్టీ అని గట్టినమ్మకం అన్నారు. బంజారాలను ఎస్టీలో చేర్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వంలో కాంగ్రెస్ దేనని, ఎస్టీ లంబాడీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కు 52 వేల ఓట్ల భారీ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. మాకు తెలిసిన గత 50 సంవత్సరాల నుండి ఇప్పటివరకు తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎస్టి లంబాడీల కు ఇవ్వలేదు అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం మొత్తంలో గిరిజన ప్రత్యేక గ్రామపంచాయతీ లు 29, గిరిజన ఉమ్మడి గ్రామపంచాయతీ 27లు నియోజకవర్గంలో మొత్తం ఆవాస తండాలు 105 లు ఉన్నాయి. వీటి మొత్తంలో అత్యధిక గిరిజన గ్రామాలు ఉన్న మండలం తిరుమలగిరి మండల%శీ%లో గిరిజన ప్రత్యేక గ్రామపంచాయతీ లు 8, గిరిజన ఉమ్మడి గ్రామపంచాయతీ 4, మండలంలో మొత్తం గిరిజన ఆవాస ప్రాంతాలు 28 , గ్రామ పంచాయతీలు ఎక్కువగా ఉన్నాయని అని అన్నారు. ప్రతిసారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా గిరిజనులు నిలబడ్డారని అన్నారు. ఇప్పటికైనా తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి నియోజకవర్గంలో వివిధ మండలాల్లో లంబాడి సామాజిక వర్గానికి చెందిన వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవి లేదు ఇప్పటికైనా ఆలోచించి కాంగ్రెస్ పెద్దలు లంబాడి సామాజిక వర్గానికి తిరుమలగిరి మండల శాఖ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా టీ షర్ట్ ల పంపిణీ..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి

అంతర్జాతీయ యోగాదినోత్సవంను పురస్కరించుకొని శనివారం మియాపూర్ డివిజన్ మయూరి నగర్ పార్క్ లో నిర్వహించనున్న యోగ కార్యక్రమానికి భారతీయ పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు, పురుషులకు టీ షర్ట్స్ అందించే కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జీవితం ఆరోగ్యంగా, నిత్యం ఉషారుగా, అనారోగ్య రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం ఒక గంట సేపు యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని సూచిస్తూ నేడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచిస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, లక్ష్మణ్ ముదిరాజ్, మహేష్ యాదవ్, గుండె గణేష్ ముదిరాజ్, ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్, కృష్ణ, పాపయ్య, అరవింద్ రాము ,రాజేందర్, మొదలగు వారు పాల్గొన్నారు.



# సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న సివిల్ కేసుల్లో పంచాయతీ కార్యదర్శులు జోక్యం చేసుకోకూడదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.ఒక వేళ ఎవరైనా పంచాయతీ కార్యదర్శి ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు సివిల్ వివాదాల్లో, ముఖ్యంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో జోక్యం చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కొన్ని సందర్భాల్లో, న్యాయస్థానాల్లో విచారణ జరుగుతుండగానే పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద స్థలాల్లో/ఇళ్లలో ఇంటి నంబర్లు కేటాయించడం లేదా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల గ్రామస్థాయిలో న్యాయపరమైన సంక్లిష్టతలు పెరిగి, వివాదాలు మరింత తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఈ రకమైన చర్యలు అనధికారికమైనవిగా, పరిపాలనా హోదాకు అతీతమైనవిగా పరిగణించబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇవి న్యాయ ప్రక్రియలకు భంగం కలిగించడమే కాకుండా, పంచాయతీరాజ్ శాఖకు ,జిల్లా యంత్రాంగాయానికి అనవసరమైన న్యాయ పరమైన సమస్యలను తెచ్చిపెడుతున్నాయని ,అలాగే ప్రజలనుండి విమర్శలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. అందువల్ల పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద ప్రాంతాల్లో/ఇళ్లలో లేదా లిటిగేషన్ ఉన్న సందర్భాల్లో ఇంటి నంబర్లు లేదా ఆస్తి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఇలాంటి అనధికారిక చర్యలను జిల్లా యంత్రాంగం ఇకపై సహించబోదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ విషయంపై ఎంపిడిఓ లు,ఎం పి ఓ లు పై సూచనల పై పంచాయతీ కార్యదర్శులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ కుటుంబ సమేతంగా శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, ఆలయ సూపరింటెండెంట్ రాములు, గజ్జె వెంకటేష్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎన్పీడీసీఎల్ ఎస్ఈ కి మహబూబాబాద్ జిల్లా ఎస్ఈ గా అదనపు బాధ్యతలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



తెలంగాణ ఉత్తర పంపిణీ విద్యుత్ సంస్థ( ఎన్పీడీసీఎల్) ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఇనుగుర్తి శ్రీనివాసచారి కి మహబూబాబాద్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పదవికి పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించడానికి నియమితుల య్యారు. ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# జలయోగాన్యాసంలో దిట్ట.. రాం రంగారావు





నీటిపై పద్మాసనం వేస్తున్న రామరంగారావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన న్యాయవాది తడకమళ్ళ రామ్ రంగారావు నలభయ్యేళ్లుగా యోగాభ్యాసం చేస్తూ ఆదర్శంగా నిలిచారు. సర్వంగాసనం, భుజంగాసనం, మయూరా సనం, పవనముక్తాసనం, సర్వాసనం, శీర్షాసనం, హలాసనం, సుఖాసనంలో తనదైన శైలిలో నైపుణ్యం సాధించారు. అన్నింటా నైపుణ్యం సాధిస్తూ, జలయోగాన్యాసంలో దిట్ట. నీటిలో ఈత కొడుతూ యోగా విన్యాసాలు చేయడం ఆయన ప్రతిభాపాటవాలకు నిదర్శనం. మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి, ఆరోగ్యానికి యోగాసనాల కంటే మించిన దివ్య ఔషదం ఏది లేదని రంగారావు అన్నారు. శారీరక, మానసిక వత్తిడుల నుండి విముక్తి పొందాలంటే యోగాభ్యాసం అనివార్యమని, ప్రతి ఒక్కరూ యోగాభ్యసించాలని కోరారు.

# సమస్యలకు తావివ్వొద్దు ..భూ వివాదాలకు చెక్

## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**



భూ సమస్యలపై భూ భారతి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులు నిర్దేశిత సమయం లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు శుక్రవారం అడ్డాకుల్ మండలం గుడిబండ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరై అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా వివరాలుఅడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో తప్పని సరిగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

## రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజన్ గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు ,విద్యాసాగర్, నల్లజాల శ్రీనివాసరావు,కొనతం శ్రీనివాసరెడ్డి ,బాగ్దాద్,యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ,నెమ్మది దేవమని,రామారావు తదితరులు పాల్గొన్నారు.

